నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
శుక్రవారం 24 జనవరి 2025 13 పేజీలు





## పదవులొస్తాయి..పోతాయి..
# అభివృద్ధే శాశ్వతం

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- కరీంనగర్ లో రాజకీయ విమర్శలు చేయను
- అందరితో కలిసి పనిచేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన కేంద్ర మంత్రి
- నేడు కరీంనగర్ కు కేంద్ర మంత్రి ఖట్టర్ రాక

2లో

## వార్తాల సేకరణలో
# సూర్య దినపత్రికకు ప్రత్యేక స్థానం

- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- సూర్య దిన పత్రిక 2025 డైరీని ఆవిష్కరించిన కేంద్ర మంత్రి

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో





## త్వరలో ముగియనున్న
# సింగిల్ విండోల కాల పరిమితి

### - పొడిగిస్తారా...? - ప్రత్యేక అధికారులా...?

**సూర్య, హుజురాబాద్.**
గ్రామీణ ప్రాంతంలోని సన్న చిన్న కారు రైతుల సంక్షేమం కోసం వారిని ఆర్థికంగా ఆదుకొని బలోపేతం చేయడం కోసం ఏర్పాటుచేసిన సింగిల్ విండోల కాలపరిమితి త్వరలో ముగియనుడడంతో ప్రస్తుత అధ్యక్షులను పొడగిస్తారా...? లేదా..? వారి స్థానంలో ప్రత్యేక అధికారులతో పాలన కొనసాగిస్తారా అన్న చర్చ జరుగుతుంది. 20వ శతాబ్దంలో సహకార ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో సింగిల్ విండో వ్యవస్థలను ఏర్పాటు చేశారు. పి.ఏ.సి.ఎస్.లు రైతులకు స్వల్ప, మధ్య కాలిక రుణాలను అందించి రైతులకు ఉపయోగపడుతున్నాయి. 1970లో సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడం కోసం ఈ వ్యవస్థను రాష్ట్రంలో ఏర్పాటు చేశారు తర్వాత కాలంలో సరళీకృత విధానం లో రైతులకు ఇతర వ్యక్తులకు వ్యవసాయ రుణాలు, వ్యవసాయ పనిముట్ల కోసం రుణాలు, బంగారంపై రుణాలు అందిస్తూ రైతాంగానికి అత్యంత త్వరితగతిన సేవలందిస్తూ సింగిల్ విండో లు పనిచేస్తున్నాయి. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు వ్యవసాయ ఇన్పుట్ లు అందించడం ద్వారా రైతులకు మేలు చేస్తుంది. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ లో కూడా పిఏసిఎస్ సహాయం చేస్తుంది. వీటినీ రాష్ట్ర (మిగతా 2లో)




## రిటైర్డ్ టీచర్ నుంచి లంచం తీసుకుంటూ
# ఏసీబీకి చిక్కిన ఎస్టీవో

**సూర్య-గోదావరిఖని:**
ఉద్యోగ విరమణ పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడి నుంచి రూ.10 వేలు లంచం డిమాండ్ చేసిన రామగుండం సబ్ ట్రెజరీ అధికారి (ఎస్టీవో) ఏకుల మహేశ్వర్, అతని కింది అధికారి రెడ్డవాణి పవన్ గురువారం లంచం తీసుకుంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు ట్రాప్ చేసి పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే గత ఏడాది జూన్ మాసంలో పదవి విరమణ పొందిన ఉపాధ్యాయుడు కన్నూరి ఆనందరావు కు సంబంధించిన పింఛను ఫైల్ నవంబర్ మాసంలో (మిగతా 2లో)



## మహనీయుల జీవితాలు
# మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలు

### -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**సూర్య రాజన్న సిరిసిల్ల.**
మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయాక్, జిల్లా అధికారులు లతో కలిసి పాల్గొన్నారు. నేతాజీ సుభాష్ (మిగతా 2లో)



# ఆందోళన వద్దు..అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో గురువారం జరిగిన ప్రజా పాలన గ్రామసభకు ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ప్రజాపాలన గ్రామసభల్లో చదివిన జాబితాల్లో వివిధ పథకాల కింద పేర్లు రాని అర్హులు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణ జరిపి వారిని ఎంపిక చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్ స్పష్టం చేశారు.దరఖాస్తుదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. గతంలో లాగ నాలుగు గోడల మధ్య లబ్ధిదారుల ఎంపిక చేయడం లేదని ప్రజా మధ్య వారి సమక్షంలో లబ్ధిదారులకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాలుగా ప్రజలు కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూసిన బీఆర్ఎస్ సర్కార్ ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందించిన పాపాన పోలేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు దశల వారిగా సంక్షేమ పథకాలను అమలు చేస్తు ముందుకు పోతున్నామన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేలు వారి ఖాతాల్లో జమ, పంటలకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా పెంపు వంటి సంక్షేమ పథకాలను ఈనెల 26 నుండి అందించడం జరుగుతుందని చెప్పారు. పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ఉంటుందన్నారు. గతంలో ఎమ్మెల్యే కోటా కింద,మంత్రుల కోటా కింద ఇండ్లు ఇచ్చారని కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 3500 ఇండ్లు ప్రజా కోటా కింద పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఏ సమస్యలు ఉన్నా వాటికి పరిష్కారం చేస్తూ ముందుకు పోతున్నామన్నారు.ముంపు గ్రామాల్లో 3600 పై చిలుకు ఉన్నా దరఖాస్తులను ప్రభుత్వం పరిశీలిస్తుందని వాటిని త్వరలోనే శాశ్వత పరిష్కారం అవుతుందని చెప్పారు. నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినా తర్వాత సన్నం బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం ఆనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అడ తల్లులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంపు,200 యూనిట్ల విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు.ముంపు గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పించడానికి మంత్రివర్యులు శ్రీధర్ బాబుతో ఇప్పటికే మాట్లాడటం జరిగిందని పేర్కొన్నారు.

## నేడు సిరిసిల్లకు మందకృష్ణ మాదిగ రాక

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఫిబ్రవరి 07న, హైదరాబాద్‌లో జరగబోయే వేల గొంతులు లక్ష డప్పులు మహా సభను విజయవంతం చేయడానికై నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మహా ప్రదర్శన-సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. సిరిసిల్ల జిల్లా ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వెయ్యి గొంతులు-లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన నిర్వహణ కమిటీ తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ రామంచ భారత్ మాట్లాడుతూ నేడు జరగబోయే సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. సిరిసిల్ల జిల్లా పరిధిలోని అన్ని మండలాల, గ్రామాల నుండి ప్రతి మాదిగ బిడ్డ డప్పు సంకన వేసుకొని ఉదయం 10:30 గంటలకు జిల్లా కేంద్రంలోని బిఆర్.అంబేద్కర్ విగ్రహం వద్దకు తప్పనిసరిగా చేరుకోవాలని,మంద కృష్ణ మాదిగకు పెద్ద ఎత్తున డప్పు చప్పుళ్లతో స్వాగతం పలకాలన్నారు.అనంతరం కే కన్వెన్షన్ లో జరిగే సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ రుద్రారపు రామచంద్రం మాదిగ,కళామండలి జిల్లా అధ్యక్షులు గజ్జల అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆవునూరి ప్రభాకర్ మాదిగ, గుండా థామస్ మాదిగ,ఎమ్మెస్పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ,జిల్లా కన్వీనర్ ఎలగంధుల బిక్షపతి మాదిగ,జిల్లా కో కన్వీనర్‌లు సావనపెల్లి రాకేష్ మాదిగ,దొబ్బల ఆనంద్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ సన్నాహక సదస్సు విజయవంతం చేయాలి

**సూర్య వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలం కోనాయిపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ వార్డు నాయకులతో గురువారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడం కొరకు హైదరాబాద్‌లో జరిగే వేల గొంతులు లక్షల డప్పుల మహా ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి మహా ప్రదర్శన విజయవంతం చేయడం కోసం రాజన్న సిరిసిల్ల కె ఫంక్షన్ హాల్లో 22వ తేదీ శుక్రవారం సన్నాహక సదస్సు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ మందకృష్ణ హాజరవుతున్నారని, ఇట్టి సమావేశాన్ని మాదిగ ఉప కులాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నేదురి జనార్ధన్, ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల భాస్కర్, ఎడపల్లి రాజయ్య, నేదురి శంకర్, హనుమయ్య, శ్రీనివాస్, శేఖర్, దేవయ్య, లక్ష్మణ్, రాకేష్, భూమయ్య, ప్రశాంత్, మోహన్ పాల్గొన్నారు.

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోండి

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పలు వార్డులలో కాంగ్రెస్ ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను స్వీకరించారు.సిరిసిల్ల పట్టణంలోని పలు వార్డులలో గ్రామసభలు అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాను చదివి వినిపించారు.రేషన్ కార్డుల జారీ అయిన లబ్ధిదారుల పేర్లను వెల్లడించారు.ఎవరైతే జాబితాలో పేర్లు రాలేని వారంతా దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు సూచించారు.ప్రభుత్వ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని తెలిపారు.స్థానిక 39వ వార్డులో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమం లో పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి,మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుగుల స్వరూప ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

### నంది అవార్డు గ్రహీతకు

## ముదిరాజ్ యువజన సంఘం సన్మానం

**సూర్య గంభీరావుపేట**



చాలా కాలం నుండి సమాజసేవె తన లక్ష్యంగా ఎంచుకుని ఇటీవల జాతీయ నంది అవార్డు పొందిన మల్లుగారి నర్సయ్య గౌడ్ సార్ సేవలు సమాజానికి ఆదర్శమని గంభీరావుపేట మండల ముదిరాజ్ యువజన సంఘం నాయకులు అన్నారు. మండల కేంద్రంలో సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయనను ఘనంగా శాలువాతో ఆత్మీయంగా సన్మానించారు. మా ప్రాంతానికి చెందిన సార్‌కు జాతీయ నంది అవార్డు రావడం మాకు గర్వంగా ఉందన్నారు. అన్ని రంగాల్లో తన వంతు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం వారి ప్రత్యేకత అని, వారి సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని వారి సేవలు సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలోఎస్ ఐ శ్రీకాంత్, ముదిరాజ్ యువజన సంఘం నాయకులు పిట్ల బాబు, మిను కోడె రమేష్‌లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారి శ్రీయాన్ పుట్టినరోజు వేడుక

**సూర్య బోయినపల్లి**



అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులు పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం శుభపరిణామమని తడగొండ అంగన్‌వాడీ టీచర్ రాజమని తెలిపారు. బోయినపల్లి మండలం తడగొండ అంగన్‌వాడీ కేంద్రంలో చదువుకుంటున్న సింగరి శ్రియాన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీయాన్ తల్లిదండ్రులు సింగరి సమతా వెంకటేష్ చిన్నారులకు పండ్లు అందజేశారు. చిన్నారులు, తల్లిదండ్రులు, సిబ్బంది ఉన్నారు.

## భారత స్వాతంత్ర పోరాటంలో నేతాజీ కృషి చిరస్మరణీయం

**- ప్రభుత్వ విప్ ఆది ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**



భారత స్వాతంత్ర పోరాటంలో నేతాజీ కృషి చిరస్మరణీయం అని ప్రభుత్వ విప్ ఆది ఆది శ్రీనివాస్ అన్నారు.భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన నివాళులు అర్పించారు. వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్‌లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, ఇప్పపుల అజయ్,వంగళ శ్రీనివాస్, సాగరం వెంకట స్వామి, గూడూరి మధు, కూరగాయల కొమురయ్య, కొక్కుల బాల కృష్ణ, తోట రాజు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల నారాయణ పాఠశాలలో శివ సాయి దంత వైద్యశాల వైద్య బృందంచే ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందానికి సిబ్బందికి విద్యార్థులకు పలు రకాల సంబంధిత పరీక్షలు నిర్వహించి తగిన సూచనలు ఇస్తూ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల యాజమాన్యం జిఎం గోపాల్ రెడ్డి, డిజిఎం శ్రీ వెంకటరమణ రెడ్డి, ఏజిఎం అన్నం చైతన్య రావు,ఆర్ఐ సత్యం రావు, పాఠశాల ప్రిన్సిపల్ జిమోల్,అకాడమిక్ డీన్ మహేష్,ఏవో రాజేశం,వీపీలు చైతన్య,రజిత, ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి శవం లభ్యం

**సూర్య బోయినపల్లి**



మండలం వరద వెల్లి గ్రామ శివారులోని వరద కాలువ గేట్ల వద్ద గుర్తు తెలియని మగ వ్యక్తి శవము నీటిపై తేలుతూ కనిపించినది. తెలుపు రంగు చొక్కా ధరించి దానిపై రింగులు రింగులుగా నలుపు రంగులో ఉన్నవి లుంగీ ధరించి ఉన్నాడు.ఎత్తు 5 అడుగులు వయసు,30 నుండి 40 సంవత్సరాల మధ్యలో ఉంటాడు. కొంచెం బట్టతల కలిగి ఉన్నాడు. రెండు మూడు రోజుల క్రితం నీటిలో పడినట్టు ఉన్నాడు. ఇట్టి వ్యక్తి ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ను ఆశ్రయించగలరని ఈ కింది నంబర్‌కు 8712656418 ఫోన్ చేయగలరని బోయిన్పల్లి ఎస్సై పృథ్వీదర్ గౌడ్ తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ సాధారణ సమావేశం

**- మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్**

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్ అధ్యక్షతన పాలక వర్గం 2వ సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు.ఇట్టి సమావేశంలో సభ్యులు అందరూ కలసి పలు అంశాల పట్ల చర్చించి తీర్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బోయినపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు ఎండీ బాబు, అనుముల హరికృష్ణ, గుడి శేఖర్ రెడ్డి, కల్లపెల్లి సతీష్,మెరుపుల మహేష్, నిరటి ప్రదీప్,అద్దంకి రమేష్, రోమల అజయ్, ట్రేడర్ జక్కని సందీప్, మార్కెట్ కార్యదర్శి పి. రమణ, మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు ఘన నివాళి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి కార్యక్రమాన్ని బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ నగర్‌లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ఘననివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ పత్తిపాక సురేష్, గాజుల వేణు,ఎర్రం విజయ్, మోర శ్రీహరి,కోడం ఆనంద్ బాబు, వంగ అనిల్, తాటిపాముల సత్యం, మేర్గు శ్రీనివాస్, వేముల పోశెట్టి, ఇంజపురి మురళి, దూడం సురేష్, గుండెల్లి శ్రీనివాస్,వేముల సురేష్,నారాయణ,రమేష్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలని జగిత్యాల మున్సిపల్‌లో విలీనం

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనినీ జగిత్యాల మున్సిపల్ లో కలపడం జరిగింది,క్యాబినెట్, గవర్నర్ సైతం ఆమోదం కూడా తెలిపారని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల పట్టణంలోని 17,18, 22,23,24,38 వార్డులలో 1 కోటి 3లక్షలతో ఆయా వార్డులలో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేస్తూ,కాంగ్రెస్ ప్రభుత్వం లో నుతనంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయటం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో జగిత్యాలకు మంజురయ్యే 100 కోట్ల లో 70 కోట్ల రూపాయలు యావర్ రోడ్డు అభివృద్ధికి కేటాయిస్తా అన్నారు.ప్రజల సహకారంతో



జగిత్యాల అభివృద్ధి సాధ్యం, తడి పొడి చెత్త వేరు చేయటం వల్ల పారిశుధ్యం మెరుగవుతుంది. ప్రజలు ఆలోచన చేయాలని కోరుతున్నా అన్నారు. మాస్టర్ ప్లాన్,లేఅవుట్ లకు అనుగుణంగా ప్రజలు నిర్మాణాలు చేపట్టాలి.అధికారులు, రియల్ వ్యాపారులు,బిల్డర్లు సహకారం అందించాలని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల,రైతు భరోసా మంజూరు అవుతాయి. జగిత్యాల పట్టణంలో గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులకు 40 కోట్లకు పైగా పాత బకాయిలు చెల్లించడం జరిగింది అని, పనులు వేగంగా జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం, కమిషనర్ చిరంజీవి,కౌన్సిలర్‌లు పద్మ సింగ రావు, చుక్క నవీన్, పులి రమ, జుంబర్తి రాజ్ కుమార్, గుర్రం రాము, దాసరి లావణ్య ప్రవీణ్, ఏ ఈ అనిల్, నాయకులు వీర బత్తిని శ్రీనివాస్, ప్రభాత్ సింగ్ ఠాగూర్,పోతునుక మహేష్, దుమాల రాజ్ కుమార్, కోటేశ్వర రావు, పవన్, రంగు రమేష్, భరత్,శ్రీనివాస్, శరత్ రావు, నాయకులు, వార్డు ప్రజలు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి**

**సూర్య-కోరుట్ల**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరిచే ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమని కోరుట్ల నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు అన్నారు. గురువారం పట్టణంలోని జి ఎస్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన వార్డు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రైతు భరోసా జాబితాలలో పేర్లు రానివారు, దరఖాస్తు చేసుకొని వారు ఆందోళన చెందకుండా అర్హులు అయినవారు వార్డు సభలలో పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమములో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్, వైస్ చైర్మన్ గడ్డమీది పవన్,మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, కౌన్సిలర్లు పుప్పాల ఉమాదేవి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు - వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**సూర్య,రాయికల్**



ఎస్సీ వర్గీకరణ అమలు కొరకు ఫిబ్రవరి నెలలో హైదారాబాద్‌లో నిర్వహించే "లక్ష డప్పులు-వెయ్యి గొంతులు" సన్నాహక సమావేశం మండలంలోని మైతాపూర్ గ్రామంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ సాధనలో భాగంగా ఫిబ్రవరి 7 వ తేదీన హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు - వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తలారి రాజేష్, బొమ్మెన బాబు, నాయకులు బొమ్మెన సూరత్,లింగంపల్లి లక్ష్మణ్, బొమ్మెన రాందాస్, మెడపట్ల అజయ్, మోర్తాడు బాలయ్య, మోతె సురేష్, బొమ్మెన ప్రవీణ్, బొమ్మెన తిరుపతి, జిల్లపెల్లి నరేష్, బొమ్మెన నరేష్, గంగాధర్, రాజశేఖర్, శంకర్, తిరుపతి, రాజశేఖర్, గంగారాం, ముత్తయ్య, లింగం, పోచయ్య, సాయిలు, వెంకటి,పోచాలు,సుల్తాన్,రాజన్న పాల్గొన్నారు.

## ఖోఖో ప్రపంచకప్ రిఫరీకి సన్మానం

**సూర్య మెట్‌పల్లి**

ఖో ఖో ప్రపంచకప్ రిఫరీ పట్టణ ప్రభుత్వ పాఠశాల పీఈటి అనంతుల రవీందర్‌ను పాఠశాల పూర్వ విద్యార్థులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దావుద్ రణధీర్, సాహెూ శ్రీను, ప్రసాద్, ఖాసిం, దీపక్, రమేష్, నగేష్, నరేష్, నవీన్, రోహిత్, అనిల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**సూర్య మేడిపల్లి/భీమారం**



మండలంలోని వెంకట్రావు పేట్ గ్రామంలో గురువారం రోజు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థను స్థాపించి బ్రిటిష్ సామ్రాజ్య వాదులను తరిమికొట్టిన మహా నేత అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు కడతల వెంకటేష్, మునుగూరి వినోద్,బూస రాకేశ్,ఎం డీ చాంద్ పాషా,గజ్జెల బాబు,ఎర్ర సంజీవ్ రావు,గాజుల శ్రీనివాస్,బొజ్జ మహేష్, చిలివేరి గంగరాజం, గౌడు సేలా రాజు,సుంకపాక ప్రభాకర్,సుధవేని నర్సయ్య,సుధవేణి సత్తయ్యలు పాల్గొన్నారు.

## అర్హులు అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలి

**- బిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు అవారి చందు**

**సూర్య గొల్లపల్లి**



అర్హులు అయిన వాళ్ళందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని బిఆర్ఎస్వి గొల్లపల్లి మండల అధ్యక్షుడు ఆవారి చందు గురువారం తహసీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అవారి చందు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో అరకొరగా రేషన్ కార్డులు మంజూరు అయినట్టు లిస్ట్‌లు ఇవ్వడం వలన గ్రామాల్లో గందరగోళ పరిస్థితి ఏర్పడుతుంది అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులు అయిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి నిరూపించుకోవాలి అని అన్నారు.ఇప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ కూడా ప్రభుత్వం నెరవేర్చలేక పోయిందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా అర్హులు అయిన ప్రతి ఒక్కరికీ మంజూరు చేయాలని పార్టీ తరుపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ యూత్ అధ్యక్షుడు చెవుల రవీందర్, ఉపాధ్యక్షులు కూన రాజేందర్,మాటేటి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాలకు చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు,ప్రముఖ వ్యాపారవేత్త పల్లెర్ల సురేందర్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ శివ గాయత్రి అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఒక నెలవారీ సరకులు, పండ్లు అందజేసి అనంతరం కేకు కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు రంగు రాజయ్య, కాలగిరి బాపురెడ్డి, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, ఎలిమిల్ల సత్తయ్య, తుమ్మనపెల్లి పురుషోత్తం, భానుక మహేష్ పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని టౌన్ హాల్‌లో బుధవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం అధ్యక్షులు తాటిపాముల వినోద్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించగా ఇట్టి శిబిరంకు 120 మంది కంటి పరీక్షలు చేపించుకున్నారు. వైద్యులు పరీక్షించి 75 మంది ఆపరేషన్ వసరం ఉన్నవారిని గుర్తించి 40 మందిని రేకుర్తి హాస్పిటల్‌కు పంపడం జరిగింది. మిగతా 35 మందిని మరొక ఎంపిక చేసిన రోజు పంపడం జరుగుతుందని అధ్యక్షులు తాటిపాముల వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంకు కాసారపు లక్ష్మీనారాయణ గౌడ్, పొన్నగంటి సతీష్, గుండేటి రవి ప్రోగ్రాం చైర్ పర్సన్స్ గా నిర్వహించడం జరిగింది. ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, కోశాధికారి గుండేటి గంగాధర్, చార్టర్ ప్రెసిడెంట్ శ్రీరాముల సుదర్శన్, లయన్స్ సభ్యులు సామల శ్రీహరి, అనుమల్ల విలాస్, మేన్నేని ప్రభాకర్ రావు, దోపటి దేవదాస్, మరిపెల్లి శ్రీనివాస్, ఆయిల్నేని వెంకటేశ్వరరావు, గాయత్రి శ్రీనివాస్, రేకుర్తి కంటి ఆసుపత్రి డాక్టర్ హరికృష్ణ, ఇతర లయన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

**సూర్య పెగడపల్లి**



స్వతంత్ర సమర యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను బిజెపి పార్టీ ఆధ్వర్యం లో గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అర్పించారు.ఈకార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్,మాజీ మండ ల అధ్యక్షులు గంగుల కొమురెల్లి, శేరు అంజన్న, కొత్తూరి బాబు, సంకిటి రవీందర్ రెడ్డి,కోట మల్లేశం,తోడేటి గట్టయ్య,తడగొండ అంజి,పోరెడ్డి మల్లే ష్,కడారి జనార్ధన్,కూన కుమార్, శ్రీనివాస్, ఘనంతుల పరశురామ్, పెద్ది బీరయ్య, లక్ష్మినారాయణ, అజయ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి అర్హునికి సంక్షేమ ఫలం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**సూర్య-కోరుట్ల**




అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి అన్నారు. గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా వార్డు సభను వార్డులో నిర్వహించారు. ఈ సభలో గతంలో ప్రజా పాలనలో చేసుకున్న దరఖాస్తులలో కొన్ని పథకాల కు సంబంధించిన జాబితా రాగా వాటిని సభలో చదివి వినిపించి అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ జాబితాలో రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని అన్నారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు, జువ్వాడి కృష్ణారావుల సహకారంతో వార్డులో ఎక్కువగా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందే విధంగా కృషి చేస్తానన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు, పెన్షన్, ఇందిరమ్మ ఇండ్లు, ఇప్పించడం బాధ్యతగా వ్యవహరిస్తానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి అర్హునికి సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి వార్డు ప్రత్యేక అధికారి ప్రవీణ్ కుమార్ వార్డు అధికారి జగదీశ్వర్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు అజార్, మైస ఆనంద్, కొంతం నవీన్,గంగా లక్ష్మి, బలిజ ఉమా, ఆర్ పి పావని, అంగన్వాడీ టీచర్ రత్నప్రభ తదితరులు పాల్గొన్నారు.



# మాట తప్పకుండా.. మడమ తిప్పకుండా సంక్షేమ పథకాల అమలు

## - దేశంలో ఎక్కడ లేని విధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా - పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

**సూర్య, కాల్వ శ్రీరాంపూర్**

ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం మాట తప్పకుండా..మడమ తిప్పకుండా.. భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఆయా గ్రామాల్లో అధికారులు ప్రజా పాలన గ్రామసభలు ఏర్పాటు చేశారు. మల్యాల గ్రామంలో ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా భూమిలేని రైతులకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం ద్వారా రైతులకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు మాజీ జెడ్పిటిసి లంక సదయ్య పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన పలువురి నాయకులను మాజీ జెడ్పిటిసి లంక సదయ్య శాలువాలతో సత్కరించారు. ఈనెల 26న ప్రవేశపెట్టబోయే నాలుగు పథకాల లబ్ధిదారుల జాబితాలోని పేర్లను అధికారులు ప్రజలకు వినిపించారు. ఈ సందర్భంగా పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన గ్రామసభల ద్వారా నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు అందిస్తుందన్నారు. జాబితాలో పేర్లు రాని లబ్ధిదారులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డు విషయంలో గత ప్రభుత్వం ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు ఇచ్చి ఆదుకుంటుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి 12,000 చొప్పున ఇవ్వబోతుందన్నారు. రైతుల కోసం ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేని బిఆర్ఎస్ పార్టీ రైతు దీక్ష అని ముందుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని త్వరలోనే కొత్త పెన్షన్ల దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. జాబితాలో లేని ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని మళ్లీ దరఖాస్తు చేసుకుంటే 26 తేదీనే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శ్రీమాల, ఎంపీడీవో రామ్మోహన చారి, తహసిల్దార్ ఎండి వకీల్, ఏఓ నాగార్జున,మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, గ్రామ ప్రత్యేక అధికారి కోర్ మెర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి, ఏపీవో మంజుల,నాయకులు గాజన వేన సదయ్య, ఎండి మునీర్,సబ్బని రాజమల్లు, మల్లారెడ్డి, దేవేందర్ రావు, మాదాసు సతీష్, కామెడీ వెంకట్ రెడ్డి, జక్కే రవీందర్,ఎనగంటి రవి, రామచంద్రం,శివరామకృష్ణ, రేండ్ల నగేష్, రామచంద్రారెడ్డి,వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# 25న జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్‌తో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నామని కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఓటర్ నమోదు పెంపు, ఎథికల్ ఓటింగ్‌పై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవంగా వేడుకలు నిర్వహిస్తామని, ఈ సంవత్సరం నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. జిల్లాలోని ప్రతి బూత్ స్థాయి అధికారి పోలింగ్ స్టేషన్ పరిధిలో నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ, వృద్ధ ఓటర్ల సన్మానం వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి గ్రామం, వార్డులలో ఓటర్ ప్లేడ్జ్ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో జనవరి 25న ఉదయం 11 గంటలకు జరిగే జిల్లా స్థాయి జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# సింగరేణి ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తుల క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్ట్‌లో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం(140/2018)-2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఓసీపీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ చిట్ట వెంకటరమణ చేతుల మీదుగా క్యాలెండర్‌ల ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమ నిర్వాహకులు ఆర్జీ-3 వైస్ ప్రెసిడెంట్ బత్తుల శంకర్ ఆధ్వర్యంలో జరగగా, గని మేనేజర్ రామారావు, సీఎంఓ నాయకులు పీ.నాగేశ్వరరావు, రాజశేఖర్, సీనియర్ అండర్ మేనేజర్ వినోద్ కుమార్, కార్మిక సంఘ నాయకులు ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎం.ఆర్.సి.రెడ్డి, ఐఎన్టీయూసీ ఫిట్ సెక్రటరీ రామిళ్ళ మనోహర్, ఎస్సీ నాయకులు బోటుకు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కుటుంబానికి అండగా ఉంటాం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రోడ్డు ప్రమాదంలో కుడికాలు కోల్పోయిన పెద్దపల్లి జిల్లా మనం దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ బందెల రాజశేఖర్ కుటుంబానికి అండగా ఉంటామని పెద్దపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు తెలిపారు. బుధవారం కాల్వ శ్రీరాం పురం మండలం చిన్న రాత్ పల్లి గ్రామంలో రాజశేఖర్ ను ప్రెస్ క్లబ్ సభ్యులు పరామర్శించారు. రోడ్డు ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిత్యం వార్తల సేకరణలో ముందుండే రాజశేఖర్ రోడ్డు ప్రమాదం లో కుడికాలు కోల్పోవడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన జర్నలిస్టు రాజశేఖర్ కుటుంబానికి అండగా నిలవాల ని తమ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలు రూ.30,300 వారి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చింతకింది చంద్రమౌళి, నారాయణదాసు అశోక్ తెలిపారు. అదేవిధంగా పెగడపల్లి గ్రామంలోని సన్‌షైన్ పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసిర్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి వారి కుటుంబానికి నిత్యవసర సరుకులను అందజేశారు. ఇంకా దాతలెవరైనా ఉంటే రాజశేఖర్‌కు అండ గా ఉండటానికి ముందుకు రావాలని, నేరుగా రాజ శేఖర్ సెల్ నెంబరులో 9490099402 సంప్రదించాలని వారు కోరారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సలహాదారు కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కోశాధికారి బెజ్జంకి నరేష్, ఉపాధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, వీరమల్ల విద్యాసాగర్ రావు, సభ్యులు నసీర్, జిలకర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పరాక్రమ దివస్ వేడుకలు

**సూర్య మంథని**



ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ దివస్‌గా ప్రభుత్వం ప్రకటించి ప్రతి ఏటా జనవరి 23 రోజున నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళా శాల మంథనిలో ఐక్యుఏసి, ఎన్ఎస్ఎస్ మరియు చరిత్ర విభాగం ఆధ్వ ర్యంలో పరాక్రమ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించిన ఈ కార్యక్రమం లో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సిహెచ్ పరిషయ్య మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఎంతోమంది అనేక త్యాగాలు చేసి భారతజాతి స్వేచ్ఛ కోసం పోరాడినారని, అందులో నేతాజీ సుభాష్ చంద్రబోస్ అత్యంత ముఖ్యమైన వ్యక్తి అని, బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా ఆయన విప్లవోద్యమాన్ని నడిపిన ఆయన సేవలు మరువరానివని కొనియాడారు. చరిత్ర అధ్యాపకులు సతీష్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ వారిని ఎదిరించి రెండవ ప్రపంచ యుద్ధ సమయంలోఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు చేసి జపాన్ సహకారంతో భారతదేశానికి స్వాతంత్ర్యం తేవ డానికి చలో ఢిల్లీ అనే నినాదంతో బ్రిటిష్ వారిపై యుద్ధం చేశాడని, ఆయ ఎన చివరి శ్వాస వరకు దేశం కోసం పోరాటం చేశారని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో ఐక్యఏసి కోఆర్డినేటర్ కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీ నారాయణ, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, మానస, రజిత,శ్వేత, బిందు, సహజ, ఫర్జానా బోధనేతర సిబ్బంది అశోక్, సుధాకర్, రాజు, దుర్గరాజు,సురేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కరాటే పోటీలలో ప్రతిభ చాటుతున్న ఎంపీపీఎస్ విద్యార్థులు

**సూర్య మంథని**



మంథని మున్సిపాలిటీ పరిధిలోని బోయిన్ పేట్ తెనుగుగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులు ఆల్ ఇండియా కరాటే పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల జరిగిన బెల్ట్ టెస్ట్‌లలో పాఠశాలకు సంబంధించిన 8 మంది విద్యార్థులు వివిధ స్థాయిలలో అద్భుతమైన పాటవాన్ని చూపించి రకరకాల బెల్టులను బంగారు, వెండి, కాంస్య పథకాలను సాధించారు. ఈ పాఠశాలలో చదివే విద్యార్థులకు కరాటే శిక్షణ ను ఇస్తున్న శివాని మాస్టర్‌ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బహుత్ కిషోర్, ఉపాధ్యాయుడు లోకే రాజ్ పవన్ లు అభినందిస్తూ వారి సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ఆర్థిక సహకారం అందిస్తూ పిల్లల ప్రావీణ్యతకు తోడ్పడుతున్నారు. తెనుగుగూడెం పాఠశాల నుండి విద్యార్థులు కరాటే పోటీల్లో పథకాలు సాధించడం పట్ల స్థానికులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులను మరిన్ని క్రీడా పోటీలలో పాల్గొనేలా ఉపాధ్యాయులు సిద్ధం చేస్తున్నారు.

# 25న క్రీడా వార్షికోత్సవ వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణం లోని సి.ఇ.ఆర్. క్లబ్ నందు ఈ నెల 25వ తేదీన ఆర్జీ-3, ఏపీఏ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి గాను క్రీడా వార్షికోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు అధికార ప్రతినిధి బి.సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కావున క్రీడాకారులు, క్రీడాభిమానులు, ఉద్యోగులు, ఈ వేడుకల్లో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.

# ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

**సూర్య ఓదెల**



ఇటీవల పోత్కపల్లికి పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఎస్ఐ రమేష్ గౌడ్‌ను స్థానిక నాయకులు, మాజీ సర్పంచులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీలకుంట మాజీ సర్పంచ్ పత్తి సమ్మిరెడ్డి, కనగర్తి మాజీ సర్పంచ్ దామోదర్ రెడ్డి, శానగొండ మాజీ సర్పంచ్ గుంటి శ్రీనివాస్, భీమవరం పల్లి సర్పంచ్ రవి, ఉప్పరపల్లి సర్పంచ్ ఓదెలు నాయకులు పుల్లూరు పృధ్వీరాజ్, వెంకటరెడ్డి, రమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్, తాటికొండ గోపాల్ గౌడ్, పూసాల సత్యనారాయణ, ముత్యాల ప్రభాకర్, బూడిద సుమన్, ముత్యాల రాకేష్, తూగారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తిర్మలాపూర్‌లా ప్రశాంతంగా గ్రామ సభ

## - మహిపాల్ రెడ్డి భరోసాతో సహకరించిన ప్రజలు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తిర్మలాపూర్ గ్రామంలో గురువారం ప్రజా పాలన గ్రామ సభ ప్రశాంతంగా జరిగింది. దీంతో ప్రభుత్వ అధికారులు ఎలాంటి ఇబ్బందీ లేకుండా కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి కారణమైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీసీసీ కార్యవర్గ సభ్యులు గోగూరి మహిపాల్ రెడ్డిని గ్రామస్తులు అభినందించారు. గోగూరి మహిపాల్ రెడ్డి గ్రామ సభకు ప్రత్యేకంగా హాజరు అయ్యి గ్రామ ప్రజలకు ప్రభుత్వ పథకాల అమలుకు భరోసాను ఇచ్చారు. మహిపాల్ రెడ్డి మీద ఉన్న నమ్మకంతో గ్రామ ప్రజలు పూర్తిగా సహకరించారు. గత రెండు రోజుల నుండి మండలంలో జరుగుతున్న గ్రామసభలు గందరగోళంగా మారుతున్నాయి.ఈ క్రమంలో తిర్మలాపూర్ గ్రామంలో జరిగిన గ్రామసభను ప్రత్యేకంగా చెప్పవచ్చు. మండలం లోని కొన్ని గ్రామాలలో ప్రజలు నిరసనలు తెలియజేస్తూ అధికారులపై, నాయకులపై ఆగ్రహన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ అయితే గ్రామ సభలలో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామాలలో అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నాయకులు పదవులు పొందిన వారు ఉండటం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు అత్యంత సన్నిహితులుగ చెప్పుకుంటూ చెలామణి అవుతున్న నాయకులు గ్రామ సభలు జరుగుతున్న సమయంలో గ్రామ సభలో ఉండి ప్రజలకు జవాబు చెప్పకుండా గ్రామసభ మధ్యలో నుండి జారుకున్న సంఘటనలు చోటు చేసుకున్నాయి. ప్రజా సమస్యలను తీర్చుతం అని స్థానిక గ్రామాల ప్రజలకు భరోసా ను కల్పించి ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు అండగా ఉండాల్సిన నాయకులు భాద్యతగా వ్యవహరించక పోవడం సరైన పద్ధతి కాదని కొందరు కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంపైన ప్రతి పక్షాలు ఆరోపణలు చేసినప్పుడు విలేకరుల సమావేశానికి కూడా సదరు నాయకుడు దుమ్మా కొడుతున్నారని చర్చించుంచుకుంటున్నారు. గ్రామసభ సందర్భంగా మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిగా పేద ప్రజల కోసం మాత్రమే పనిచేస్తుందని చెప్పారు. ఇళ్ళు లేని ప్రతి పేదవారికి ఇళ్లు మంజూరు చేస్తామని ఎస్సీ,ఎస్టీ లకు ఆరు లక్షల రూపాయలు మిగత వారికి ఐదు లక్షల రూపాయలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు. పేద వారికి అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో భూమి లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో సంవత్సరానికి పండేండు వేల రూపాయలను అందిస్తున్నామన్నారు. రేషన్ కార్డులు లేని ప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వం అందిస్తుంది అని చెప్పారు.రైతులకు పెట్టుబడి కోసం ఎకరానికి రెండు పంటలకు కలుపుకొని సంవత్సరానికి పంన్నెండు వేల రూపాయలను ఇందిరమ్మ రైతు భరోసా రూపంలో అందిస్తామని తెలిపారు. నాలుగు పథకాలకు సంబంధించిన అర్హుల జాబితాలలో పేర్లు లేని వారు మళ్ళీ తిరిగి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది అని ఎవరు కూడా బాద పడాల్సిన అవసరం లేదు అని తెలిపారు. స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆద్వర్యంలో గ్రామ ప్రజలందరం పార్టీలకు రాజకీయాలకు అతీతంగా కలిసి కట్టుగా ఉండి గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసుకుందామని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతి కార్యదర్శి నవీన్,అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామం లోని ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దయ్యాలు వేదాలు వల్లించినట్లు అగ్గిపెట్టె హరీష్ రావు మాటలు

## - గ్రామసభలు పెట్టని చరిత్ర గత బిఆర్ఎస్ ప్రభుత్వానికి - ప్రజా పాలనలో ప్రజల వద్దకే పరిపాలన
## - హామీల అమలులో గత బి.ఆర్ ప్రభుత్వం విఫలం

**సూర్య ఎండపల్లి**



గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హామీలు అమలు చేయలేక పూర్తిగా విఫలమయ్యారని ప్రజా ప్రభుత్వం అమలుపరిస్తే మాజీ మంత్రి అగ్గిపెట్టె హరీష్ రావు జీర్ణించుకోలేక ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని వారి మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ఘాటుగా విమర్శించారు. గురువారం మండలంలోని రాజారాం పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రభుత్వ విప్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలనుండి రైతు ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా పథకాలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం లో ప్రజల వద్ద పరిపాలన అందిస్తున్నామని, ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని, దీన్నే పనిగా పెట్టుకుని ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయని. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఒక గ్రామ సభ కూడా పెట్టని చరిత్ర మీదని ఎద్దేవా చేశారు. ఆరు గ్యారంటీలో భాగంగా గృహ జ్యోతి, గ్యాస్ సిలిండర్ మహిళలకు ఉచిత రవాణా వంటి పథకాలు అమలవుతున్నాయని, జనవరి 26 నుండి రైతు ఆత్మీయ భరోసా రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను ప్రభుత్వం ప్రారంభిస్తుందని ఇది ప్రజా శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో భాగంగానే చేస్తున్నామని, స్థానిక సంస్థల ఎన్నికలతో పథకాలకు సంబంధం లేదని అన్నారు. ప్రతి పేదవాడికి ప్రభుత్వ పథకాలు అందరమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని, ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న పేర్లలో ఏమైనా అభ్యంతరాలు ఉన్న పేరు లేక పోయినా గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని ఎవరు అధర్యపడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, తహశీల్దార్ కడార్ల రవికాంత్,నాయబ్ తహశీల్దార్ ఎడ్ల అనిల్,మండల వ్యవసాయ అధికారి కామల్ల మహేష్,రెవెన్యూ పరిశీలకులు అన్వేష్,పలువురు అధికారులు,పీసీసీ కార్యవర్గ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శైలెందర్ రెడ్డి, గెల్లు శ్రీనివాస్,కాంగ్రెస్ యువజన విభాగం నియోజకవర్గ అధికార ప్రతినిధి గాజుల విజయ్, మాజీ సర్పంచ్ గెల్లు చంద్ర శేఖర్ యాదవ్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు

**సూర్య- కోరుట్ల రూరల్**



స్వాతంత్ర సమర యోధుడు, నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి పురస్కరించుకొని ఈగల్స్ యూత్ ఆధ్వర్యంలో యూసఫ్ నగర్‌లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిలుగా తాజా మాజీ సర్పంచ్ తుక్కారం, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షులు ముక్కెర లింబద్రి, మాజీ సర్పంచ్ ఏనుగుందుల సత్యనారాయణ, మాజీ గ్రంధాలయ డైరెక్టర్ సురేష్, గ్రామ వీడిసి అధ్యక్షులు వెల్లుల శ్రీనివాస్, బీజేపీ బూత్ అధ్యక్షులు మధు, సామల్ల మల్లేశం, పల్లి రాజు గౌడ్, పల్లి జయవర్ధన్, గారు,బొద్దుల సత్యనారాయణ, యూత్ సభ్యులు రాజ్ కుమార్, కిషోర్, రఘు, వేణు, ప్రేమ్, మహేష్, పవన్,విగ్నేష్,ధనుష్,శివ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ డిగ్రీ కళాశాల సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**సూర్య జగిత్యాల అర్బన్**




జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళల డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వ ర్యంలో పరాక్రమ దివస్, సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భూమేశ్, షి టీం కానిస్టేబుల్ సౌజన్య, కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రమోద పాల్గొని సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా నిర్వహించిన ఉపన్యాస పోటీలో ప్రథమ స్థానంలో సయ్యద్ ఫలక్,బి. అంజ లి,వ్యాస రచన పోటీలో ప్రథమ బహుమతి హర్షిని, ద్వితీయ బహుమతి పి.అంజలి, తృతీయ బహుమతిని నివేదిత గెలుపొందారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం వాలంటరీ మారం గణేశ్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సంగీత రాణి, శ్రీలత, అధ్యాపకులు నీరజ, సునీత, రామచంద్రం, వరప్రసాద్ పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో కుక్కల స్వైర విహారం

### - పట్టించుకోని అధికారులు - భయాందోళనకు గురవుతున్న ప్రజలు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల కలెక్టరేట్ లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. ఐడివోసి ప్రాంగణంలో తిరుగాడుతూ వచ్చి పోయే ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. దీంతో ఆయా పనుల నిమిత్తం కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలు ఎక్కడ కుక్కలు దాడి చేస్తాయో అని భయాందోళనలకు గురవుతున్నారు. ఇటీవల వీధి కుక్కలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రజలపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సందర్భాలు ఉన్నాయి. అయితే జిల్లా స్థాయి అధికారుల కార్యాలయాలు ఉన్న ఐడివోసిలోనే కుక్కలు తిరుగుతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ దృష్టికి వెళితే తీవ్ర పరిణామాలు ఉంటాయని తెలిసినా సంబంధిత అధికారులు వీధి కుక్కలను పట్టించుకోకపోవడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలపై కుక్కలు దాడులకు పాల్పడితే బాధ్యులేవరని జిల్లా ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు కలెక్టరేట్ లో కుక్కలు సంచరించకుండా తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి జైలు శిక్ష

**సూర్య, రాయికల్**



ఎక్సైజ్ శాఖ పరిధిలో బైండోవర్ ఉల్లంఘించిన వ్యక్తికి జైలు శిక్ష విధించినట్లు ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు గ్రామానికి చెందిన అల్లెపు వెంకటనరసయ్య గతంలో ఎక్సైజ్ నేరంలో పట్టుబడి ఒక లక్ష రపాయలకు బైండోవర్ చేయగా,ఆ బైండోవర్‌ను ఉల్లంఘించి మళ్ళీ నాటుసారా విక్రస్తూ పట్టుబడటంతో,లక్ష రూపాయలు జరిమానా విధించారు.సకాలంలో జరిమానా చెలించలేకపోవడంతో గురువారం రాయికల్ తహసీల్దార్ ముందు ఎక్సైజ్ సి ఐ జగిత్యాల హాజరు పరచగా,అతనికి తహసీల్దార్ జైలు శిక్షను విధించినారని తెలిపారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ సి ఐ మాట్లాడుతూ నాటుసారా ఎవరైనా తయారు చేసిన,విక్రయించిన,రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాయికల్ తహసీల్దార్ ఎం డి ఖయ్యూం, జగిత్యాల ఎక్సైజ్ సి ఐ సర్వేశ్వరరావు,డి టి ఫ్ సి ఐ .సిహెచ్ రాజమౌళి,ఎస్ ఐ లు స్వప్న, రాజేందర్,రాయికల్ ఎస్ ఐ.సి హెచ్. సుదీర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ మాజీమంత్రి

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండలంలోని చెర్లపల్లె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త పడిదం సత్తయ్య భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం వారి కుటుంబాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షుడు సింహాచలం జగన్, గాదం భాస్కర్, పడిదం వెంకటేష్, పడిదం నారాయణ, మొగిలి, దుర్గం కృష్ణ, చెర్రీ శ్రావణ్, రాజేష్ పాల్గొన్నారు.

## ప్రజా పాలన వార్డు సభలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, రాయికల్**



తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన వార్డు సభలలో భాగంగా రాయికల్ పట్టణము లోని 7,8,9 వార్డుల లో వార్డు సభలు నిర్వహించారు.ఇట్టి వార్డు సభలకు ప్రజలు అధిక శాతం లో పాల్గొన్నారు.ఈ వార్డు సభలలో రేషన్ కార్డులకు 86, ఇందిరమ్మ ఇండ్ల కు 96 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.ఇట్టి వార్డు సభలకు మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు,స్పెషల్ ఆఫీసర్ జిల్లా విద్యాధికారి రాము పాల్గొని మాట్లాడుతూ ప్రజలందరూ వార్డు సభలను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వం అందించే పథకాలను పొందాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ గంద్ర రమా దేవి,వార్డు కౌన్సిలర్స్ ఎలిగేటి దివ్య అనిల్,కల్లేడ సునీత ధర్మపురి, శ్రీరాము ల సువర్ణ సత్యనారాయణ, క్లస్టర్ ఆఫీసర్ బి. వెంకటి, ఎ.ఈ.ఓ, వార్డు అధికారులు, ఆర్.పిలు, ప్రజలు, నాయకులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# దశబ్దాల సమస్య నారాయణపూర్ ప్రాజెక్టు

**- ప్రాజెక్టును పూర్తి చేస్తాం..ముంపు బాధితులను ఆదుకుంటాం - సజావుగా గ్రామసభలు**
**- గ్రామసభలపై అబద్ధపు ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ బేవర్స్ బ్యాచ్**
**- చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం**

**సూర్య, గంగాధర**



గంగాధర మండలంలోని నారాయణపూర్ ప్రాజెక్టు దశాబ్దాల సమస్య తీర్చడానికి దశాబ్దాలుగా మారిన ప్రాజెక్టు అభివృద్ధిపై ఎవరు దృష్టి సారించలేదని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం మధురనగర్‌లో విలేకరులతో మాట్లాడుతూ నారాయణపూర్ గ్రామం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన గ్రామ ముంపు సమస్య పరిష్కారం కాలేదన్నారు.చొప్పదండి నియోజకవర్గం లోని పెండింగ్ ప్రాజెక్టులను అన్నిటినీ పూర్తి చేసి, చివరి మడి వరకు సాగునీరు అందజేస్తామన్నారు.నారాయణపూర్ గ్రామ ముంపు సమస్యలను పరిష్కరించి ఆదుకుంటామన్నారు. గ్రామాల్లో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందజేయడానికి ప్రభుత్వం గ్రామ సభలను నిర్వహిస్తోందన్నారు. గత పదేండ్లలో అప్పటి ప్రభుత్వం ఒక్క గ్రామ సభను కూడా నిర్వహించలేదన్నారు. ఒక రేషన్ కార్డు అందించలేదన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభలకు విశేష స్పందన లభిస్తోందన్నారు. గ్రామ సభలకు వస్తున్న స్పందనను చూసి ఓర్చుకోలేక కొందరు బేవర్స్ బిఆర్ఎస్ బ్యాచ్ అసత్యపు ప్రచారం చేస్తూ రాక్షసానందం పొందుతున్నారని అన్నారు. చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తామని ప్రకటించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్‌కు నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, సత్తు కనుకయ్య, కంకణాల రాజగోపాల్ రెడ్డి, బుర్గు గంగన్న, అట్లా రాజశేఖరరెడ్డి,దోర్నాల శ్రీనివాసరెడ్డి, రాచమల్ల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్,డైరెక్టర్లు రుద్ర మల్లేశం, పెంచాల చందు, మంత్రి మహేందర్, పడితే పల్లి కిషన్, కొల ప్రభాకర్, గంగాధర సుదర్శన్,మ్యాక వినోద్,వేముల అంజి, గుజ్జుల బాపురెడ్డి, బత్తిని సత్తయ్య, నగేష్, మేర్గ కొండయ్య, కోల పురం లక్ష్మణ్, అల్వాల తిరుపతి, రామ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు వొడ్నాల యగ్నేష్, రోహిత్ రెడ్డి, అనిల్, సంపత్ అంగిరేకుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**- ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి - వివిధ శాఖల అధికారుల సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



జిల్లా కేంద్రంలో నేడు కేంద్ర పట్టణ అభివృద్ధి గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ పర్యటన నేపథ్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన అంబేద్కర్ స్టేడియంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్, గీతాభవన్ సమీపంలో మల్టీపర్పస్ పార్క్, హౌసింగ్ బోర్డ్ కాలనీలో 24 గంటల తాగునీటి సరఫరా, కుమార్ వాడి ఉన్నత పాఠశాలలో స్మార్ట్ తరగతి క్లాసులను ప్రారంభించనున్నారు. ఈ మేరకు గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. రూట్ మ్యాప్, ట్రాఫిక్ సమస్య, ప్రోటోకాల్, బందోబస్తు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసులను ఆదేశించారు. పబ్లిక్ మీటింగ్ వద్ద అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. వేదిక వద్ద ప్రోటోకాల్ సమస్య రాకుండా చూడాలన్నారు. తాగునీరు, సరిపడ కుర్చీలు ఏర్పాటు చేయించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. మంత్రి ప్రారంభించే ప్రతి చోట స్టాండింగ్ బోర్డు, ఫోటో సెషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఆయా చోట్ల శానిటేషన్, క్లీనింగ్ చేపట్టాలన్నారు. ఆయా రూట్లలో వీధులను స్వీపింగ్ యంత్రాలతో శుభ్రం చేయించాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్, నగర కమిషనర్ చాహత్ బాజ్ పేయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీఓ మహేశ్వర్, నగరపాలిక ఎస్ఈ రాజ్ కుమార్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**- ఏర్పాట్లు పరిశీలన...**

అనంతరం కలెక్టర్ ఉన్నత అధికారులతో కలిసి అంబేద్కర్ స్టేడియంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్, మల్టీపర్పస్ పార్క్, హౌసింగ్ బోర్డు కాలనీ వాటర్ ట్యాంక్ పరిసరాలు, కుమార్ వాడి పాఠశాలలకు వెళ్లి ఏర్పాట్లను పరిశీలించారు. పబ్లిక్ మీటింగ్ జరిగే వేదికను పరిశీలించారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. అతిథుల కోసం ఆర్అండ్ గెస్ట్ హౌస్ వద్ద ఏర్పాట్లు పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.

## దివ్యాంగుల జాబ్ మేళాకు విశేష స్పందన

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం జరిగిన దివ్యాంగుల జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. హుజురాబాద్ పరిసర ప్రాంతాల నుండి జాబ్ మేళాకు 146 మంది దివ్యాంగులు హాజరయ్యారు. వారి వద్ద నుండి దరఖాస్తులు స్వీకరించి వారి అర్హతలకు అనుగుణంగా ఉద్యోగ కల్పన చేయనున్నారు. జాబ్ మేళాకు 8 కంపెనీలు హాజరై దరఖాస్తు చేసుకున్న 146 మంది నుండి కొంత మందిని ప్రాథమికంగా ఎంపిక చేసుకున్నారు. రెండో విడత ఇంటర్వ్యూ తర్వాత వారికి ఉద్యోగాలు లభించనున్నాయి. కాగా జాబ్ మేళాను హుజురాబాద్ తహశీల్దార్ కే.కనకయ్య, ఇంచార్జీ డిడబ్ల్యూఓ సబిత, హుజురాబాద్ సిడిపిఓ ఎం.సుగుణ, సిడిపిఓలు కస్తూరి శ్రీమతి, సూపర్ వైజర్లు పద్మ, రాజేశ్వరి, రమ, శ్యామల, శిరీష, స్వరూప, వివిధ కంపెనీల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కుక్కల భీభత్సం ఒక్కరికి గాయాలు

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని దావన్ పెల్లి గ్రామంలో ఊర కుక్కలు భీభత్సం సృష్టించాయి.కుక్కల దాడిలో గ్రామానికి చెందిన భూక్యా తిరుపతికి గాయాల య్యాయి.కుక్కల దాడి తీవ్ర స్థాయిలో ఉండడం వల్ల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.కుక్కలను అదుపు చేయాలని అధికారులను గ్రామస్తులు కోరారు.

## ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తుంది

**సూర్య, వీణవంక**



రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అందిస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్ అన్నారు. మండలంలోని చల్లూరు, బేతిగల్, కొండపాక గ్రామలో ఏర్పాటు చేసిన గ్రామసభలో అధికారులతో కలిసి లబ్దిదారుల నుండి దర ఖాస్తులు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం శాసన సభ ఎన్నికల సమయంలో ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని అన్నారు. అంతకు ముందు సభలో మండల అధికారులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందని వారు దరఖాస్తులు ఇవ్వాలని,అధికారులు ప్రతి ఒక్క దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘపాల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కర్ర తిరుపతి రెడ్డి, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, నాయకులు ఆలె మధుసూదన్, గడ్డం కుమార్, సోహెల్, ఏజాజ్ పాషా, లక్ష్మణ్, ఈదునూరి పైడి కుమార్, రాచపల్లి కుమార్, మేడగొని శ్రీనివాస్, ఆవాల రామకృష్ణ, వ్యవసాయశాఖ అధికారి, గ్రామ కార్యదర్శి, మండల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా పరాక్రమ దివస్ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

నేతాజీ 128వ జయంతిని పురస్కరించుకొని గురువారం ఏబివిపి ఆధ్వర్యంలో పరాక్రమ దివస్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏబివిపి కార్యదర్శి జన్ను తేజ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొని ప్రాణాలను త్రుణ ప్రాయంగా దేశం కోసం త్యాగం చేసిన గొప్ప మహనీయుడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్స్ కన్వీనర్ పెరుగు అభిలాష్, సంయుక్త కార్యదర్శి విజయ్, నగర ఉపాధ్యక్షులు భరత్, యశ్వంత్, శివ తదితరులు పాల్గొన్నారు.


## ప్రకటన

నేను పెండల రాజం S/O రెడ్డి, ఇంటి నెం. 5-57, రామాజీపేట గ్రామం రాయికల్ మండలం, జగిత్యాల జిల్లా, తెలంగాణ రాష్ట్రం, అను నేను పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా నా పేరు ఆధార్ కార్డ్ & పాన్ కార్డ్‌లో పెండల రాజం S/O రెడ్డిగా నమోదు చేయబడింది. అలాగే నా పేరు నా పాస్‌పోర్ట్‌లో పెండేల రాజన్న S/O రెడ్డి అని నమోదు కాబడింది. కావున పెండల రాజం S/O రెడ్డి ఏ పెండేల రాజన్న S/O రెడ్డి అనే రెండు పేర్లు నావేనని ఇందుమూలంగా ప్రకటిస్తున్నాను.

**ఫోన్ .నెం. 99497 29374**



## గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


## పంచాయతీరాజ్ ఈఈ కుటుంబానికి ఎమ్మెల్యే, కలెక్టర్ పరామర్శ

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**



పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్‌కు గుండెపోటు రాగా అపోలో హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించాడు. సమాచారం తెలుసుకున్న కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారా యణ, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ హాస్పిటల్ కు వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి ఆకస్మికంగా మృతి చెందడంపై విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి

**సూర్య, కొత్తపల్లి**




నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో విద్యార్థులు, యువత ముందుకు వెళ్లాలని కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి తెలిపారు. నేతాజీ 128వ జయంతి సంద ర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారతదేశ స్వాతంత్రం కోసం ఎంతోగాను పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అనుమల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు.

## కొండూరి శ్రీనివాస్‌కు సన్మానం

**సూర్య, కరీంనగర్ టౌన్**



అలయన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొండూరి శ్రీనివాస్‌ని ఘనంగా సన్మానించారు. ఆయన టీజీఎన్‌పీ డీసీఎల్ (తెలంగాణ నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్) వరంగల్ పరిధి కంపెనీ సెక్రటరీగా ఎన్నికైన సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది. అలయన్స్ ట్రస్ట్ KNR వ్యవస్థాపక ఛైర్మన్ డా.శ్రీనివాస్ ఎలగందుల ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు ఇంజినీర్ ఈధ కుమారస్వామి, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, చెర్మాల వెంకటేశ్వర్లు, కొంజెర్ల మహేష్, అల్లాడి శ్రీనివాస్, పులాల శ్యామ్, సుద్దపల్లి ప్రసాద్, భూపతి వరుణ్,సుధాకర్, డా.సౌమ్య, డా.సాయి మేఘనా, డా.సాయిప్రీతం, హాస్పిటల్ సిబ్బంది పాల్గొని శ్రీ కొండూరి శ్రీనివాస్‌కి అభినందనలు తెలియజేశారు.

## 25న జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

ఈనెల 25న శనివారం హుజురాబాద్‌లో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో, ఓటర్లతో ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# ఇచ్చిన ప్రతి హామీలను నెరవేరుస్తాం

## - ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆగం కావొద్దు - మానకొండూర్ ఎమ్మెల్యే: డా.కవ్వంపల్లి సత్యనారాయణ

**సూర్య - మానకొండూర్ :**
ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని అమలు చేసి తీరుతామని మానకొండూర్ శాసనసభ్యుడు డా డా.కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతిష్టాత్మకమైన నాలుగు సంక్షేమ పథకాల అమలులో భాగంగా గురువారం మానకొండూర్ మండలం ముంజంపల్లిలో నిర్వహించిన గ్రామసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందనన్నారు. ప్రతి హామీని అమలు చేస్తామన్నారు. హామీల అమలు విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దని,ప్రతిపక్షాల ప్రచారాలను నమ్మి ఆగం కావద్దని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు అనవసరపు రాద్ధాంతం చేస్తూ సభలను అడ్డుకొనే ప్రయత్నం చేస్తున్నాయని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధిని అడ్డుకునే ప్రతిప్రక్షాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. గ్రామ సభల ద్వారా ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందని, రాష్ట్ర ప్రభుత్వం అప్పుల్లో ఉన్నప్పటికీ కూడా పేదలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు అందించేం దుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. ఇప్పటికే ఉచిత బస్సు ,ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్ లాంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేయడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం కిందామీద పడగా, అధికారంలోకి వచ్చి ఏడాదికే కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల వరకు రుణ మాఫీ చేయగలిగిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ముంజంపల్లి గ్రామంలో 195 మందికి కోటి 26 లక్షల 28వేల రూపాయల రుణమాఫీ,సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ పొందలేని మరికొందరి త్వరలోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ మండల తహశీల్దార్ రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి పద్మలత, సాంకేతిక సహాయకురాలు మమత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందరిగి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విచారణలో ఏం తేలింది. ?

## - ఒకే రోజు మూడు చోట్ల ఎలా సాధ్యం
## - ప్రధానోపాధ్యాయుడి పై చర్యలు శూన్యమేనా



**సూర్య మల్లాపూర్**
పాఠశాల విధులకు హాజరైనట్లు సంతకం చేసి మధ్యాహ్నమే వెళ్లిపోయిన ప్రధానోపాధ్యాయుడి తీరుపై అక్కడ నేనే ఇక్కడ నేనే' సంతకం వుంటుంది సర్ వుండరు అనే శీర్షికణ నేటి దినపత్రిక సూర్యలో జనవరి10న ప్రచురితమైన విషయం విదితమే. మండలంలోని సాతరం గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి తనిఖీ చేయగా సదరు ప్రధానోపాధ్యాయుడు డిసెంబర్19న విధుల్లో వున్నట్లు రిజిస్టర్ లో హాజరు వుంది కాని ..ఆరోజు విధుల్లో లేరని ముందస్తు హాజరు వేసుకుని వెళ్లిపోయినట్లుగా మండల విద్యాధికారి విచారణలో తేలింది. ఆశ్చర్యమేంటంటే సదరు ప్రధానోపాధ్యా యుడు పాఠశాలలో ఉదయం, మధ్యాహ్నం ఉన్నట్లు హాజరు వేసుకొని పాఠశాల పిల్లలతో వనభోజనం నిర్వహించి స్థానిక పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులను ఆహ్వానించి విందు జరిపినట్లు వినికిడి. అయితే అదే మధ్యాహ్నం ఒంటి గంటకు జగిత్యాల జిల్లాలో జరుగుతున్న నిరవధిక సమ్మె కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఫోటో చక్కర్లు కొడుతున్నాయి. ఒకే సమయంలో సాతరం పాఠశాలలో, స్థానిక పిక్ నిక్ కార్యక్రమం లో, జిల్లాలోని సమ్మె కార్యక్రమం లో వుండటం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇంతా జరిగినా ఉన్నతాధికారులు స్పందించకపోవటం చర్యలు గైకోనకపోవడంలో అంతర్యం ఏంటనేది ప్రశ్నార్థకం. మండల విద్యాధికారి ప్రధానోపాధ్యాయుడికి మద్దతు పలుకుతు న్నారా..? జిల్లా అధికారుల వద్ద సదరు ప్రధానోపాధ్యాయుడు సంబంధిత యునియన్ లీడర్ లతో మంతనాలు జరుపుతున్నారా తెలియాల్సి వుంది. ఏదిఏమైనా ప్రభుత్వ పాఠశాలల విద్యావ్యవస్థ అస్తవ్యస్తం కావడానికి ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని కొట్టొచ్చినట్లుగా ఈ సంఘటన నిలుస్తుంది. ఉన్నతాధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకుంటారో ప్రభుత్వ పాఠశాల లను గాలికి వదిలేస్తారో వేచి చూడాలి.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - ఆటో నడిపిన 'ఆది'

**సూర్య వేములవాడ:**
రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ వద్ద తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారి అద్వర్యలో నిర్వహిస్తున్న జాతీయ రహదారి భద్రత మహొత్సవాలు 2025లో భాగంగా నిర్వహిస్తున్న సడక్ సురక్ష అభియాన్ జాగ్రత్త కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డిలు పాల్గొని, జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో భాగంగా తిప్పాపూర్ బస్టాండ్ నుండి రాజన్న ఆలయం వరకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా ఆటో నడిపారు. అనంతరం కోరుట్ల బస్టాండ్ వద్ద మానవహారంలో పాల్గొని రోడ్డు భద్రత ప్రమాణం చేశారు. అనంతరం ప్రభుత్వ విప్



మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత యమాలను పాటించాలని కోరారు. ప్రతీ ఒక్కరు రోడ్డు ఎక్కిన నుండి ఇంటికి వచ్చే వరకు క్షేమంగా వచ్చేలా జాగ్రత్తగా వాహనాలు నడపాలని, డ్రైవర్ స్థానంలో కూర్చున్న వారు కొన్ని నియమాలను పాటిస్తూ ఇంట్లో తమ తల్లిదండ్రులు ఎదురు చూస్తున్నారని గమనిస్తూ ముందుకు పోవాలని సూచించారు. మద్యం సేవించి, సెల్ ఫోన్ లు మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని, ఏదైనా అనుకోని ప్రమాదం ఎదురైతే వారి కుటుంబ సభ్యులు కుటుంబ పెద్దను కోల్పోతారని తెలిపారు. డ్రైవింగ్ చేసే వారూ అప్పుడప్పుడు కొంచెం విశ్రాంతి తీసుకోవాలని, రవాణా శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిం చడం అభినందనీయం అన్నారు .ఇలాంటి కార్యక్రవ ంలో నిర్వహించడం వలన కొంత మందిలో అయిన మార్పు వస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చడానికి కృషి చేస్తున్నారని, వాహనదారులు రోడ్డు భద్రతతో పాటు ఆరోగ్య భద్రతా కూడా ఉండేలా చూసుకోవాలన్నారు. ఆటో యూనియన్ వాళ్లకి ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని,



ఇల్లు లేని ఆటో కార్మికులకు ఇందిరమ్మ మంజూరు చేయిస్తానని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులను ఇలాంటి అవగాహన సదస్సుల్లో భాగస్వామ్యం చేయడం వల్ల విద్యార్థులు తమ తమ తల్లిదండ్రులకు ఒక అవగాహన కల్పిస్తారని, పోలీసు వారు ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రవ ంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, ఆటో యూనియన్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్,డిటివో లక్ష్మణ్ ,ఎంవిఐ వంశీధర్, డిపో మేనేజర్ , సీఐ విరప్రసాద్, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు, కౌన్సిలర్ లు ఆటో యూనియన్ నాయకులు ఉన్నారు.



# విల విల వాలే పోద్దుకు రంగులతో ఉదయించేలా....

**సూర్య-పెద్దపల్లి రూరల్**
విల విల వాలే పోద్దుకు రంగులతో ఉదయించే లా సూర్యుడు... పొగ మంచు తో ఆహ్లాదకరమైన వాతావరణం .. మండలంలోని పెద్దకల్వల గ్రామంలో గురువారం ఉదయం పొగమంచుతో పొడుస్తున్న పొద్దు.. తాటిచెట్ల మధ్య నుండి వస్తున్న రంగు రంగుల సూర్యుడు ఫోటో ను సూర్య రిపోర్టర్ క్లిక్ మనిపించాడు.

# మండలంలో పెద్ద పులి సంచారం

## - ఆవును చంపి తిన్న పెద్దపులి
## - భయాందోళనలో కొండాపూర్ గ్రామస్తులు
## - నిర్ధారించిన ఫారెస్టు అధికారులు
## - 25 వేల ఎకరాల అటవీ ప్రాంతం

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం కొండాపూర్ అటవీ ప్రాంతం లో ఓ రైతు పొలం వద్ద ఉన్న ఆవును పెద్ద పులి చంపి తిన్న సంఘటన చోటు చేసుకుంది. కొండాపూర్ గ్రామానికి చెందిన గుండు బాబు అనే రైతు అటవీ ప్రాంత శివారులోని తన వ్యవసాయ పొలం వద్ద బుధవారం ఆవును కట్టివేసి ఉంచారు. గురువారం ఉదయం వెల్లి చూడగా అటవీ జంతువు చంపి తినడంతో ఫారెస్ట్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. పెద్ద పులి తిన్నట్టుగా రైతు భావించాడు. అటవీ ప్రాంతం శివారులో ఉండే కొండాపూర్ గ్రామ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించగా తోలుత పెద్ద పులి జాడలేదని తోడేలు, వేట కుక్కలు దాడి జరిపి ఉంటాయని అనుమానం వ్యక్తం చేశారు. అనంతరం పెద్ద పులిగా భావించిన అధికారులు ప్రజలను అప్రమత్తం చేశారు. మండలంలోని అటవీ ప్రాంతం ఉన్న కొండాపూర్, దమ్మయ్యపేట, రామకిష్టాపూర్, బొల్లోని చెరువు గ్రామాల ప్రజలను అటవి ప్రాంతానికి ఒంటరిగా వెల్లకూడదని సూచించారు. కాగా కొడిమ్యాల ఫారెస్ట్ రేంజ్ విస్తీర్ణం 40 వేల ఎకరాలు ఉండటంతో పెద్ద పులులు వచ్చే అవకాశముందని కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. గ్రానైట్ క్వారీలు లేక అటవీ ప్రశాంతంగా ఉండటంతో పెద్ద పులులు వచ్చే అవకాశాలు ఉన్నాయని కొందరు అటవీ అధికారులు తెలిపారు.

# నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలు

## -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
## -జనవరి 25న సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహణ

**సూర్య రాజన్న సిరిసిల్ల**



నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో 15వ జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలను సమీ కృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీ ప్ కుమార్ ఝ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గ దర్శకాల ప్రకారం ఓటర్ నమోదు పెంపు, ఎథికల్ ఓటింగ్ పై అవగా హన కల్పించేందుకు ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినో త్సవంగా వేడుకలు నిర్వహిస్తామని, ఈ సంవత్సరం నథింగ్ లైక్ ఓటింగ్, ఐ ఓట్ ఫర్ ష్యూర్ అనే థీమ్ తో వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరే ట్ లోని సమావేశం మందిరంలో జనవరి 25న ఉదయం 11 గంటలకు జరిగే జిల్లా స్థాయి జాతీయ ఓటర్ దినోత్సవ వేడుకలకు హాజరై విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వందలాది మందికి ఇందిరమ్మ గృహాలు వచ్చేనా!

## - మంజూరు లిస్ట్ కాదు మొత్తం లిస్ట్ చదివారు - అస్తవ్యస్తం గ్రామసభలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో గందరగోళ పరిస్థితి నెలకొంది. నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించిన అర్హుల జాబితాను అధికారులు చదువుతున్న సమయంలో చివరగా ఇందిరమ్మ నివాస స్థలం లేని వారి జాబితా చదివే ముందు ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజలు అధికారుల జాబితా తయారు పై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గానికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు 3500 అయితే ఒక్క కమాన్ పూర్ మండలం లో అర్హులైన వారు 800 లకు పైగా ఎలా జాబితా పేరుతో పేర్లు చదువుతారని ప్రశ్నించారు. ఒక్క గ్రామ పంచాయతీకి ఆ స్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే పరిస్థితి ఎట్టి పరిస్థితిలో లేదని, ప్రజలను అమాయకులను చేస్తూ.. వారి మనోభావాలతో ఎలా చెలగాటం ఆడుతారంటూ ప్రశ్నించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో చాలా మంది అర్హులు ఉన్నప్పటికీ వారి పేర్లు అర్హుల జాబితాలో లేవని, ఇలా అరకొర సమాచారంతో ప్రజా పాలన పేరిట గ్రామ సభలు నిర్వహిస్తూ ప్రజలను గారడి విద్యతో ప్రభుత్వం మోసం చేస్తుందని దుయ్యబట్టారు. ఇప్పటికైన నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుతున్న హైడ్రామా చేస్తున్నారని. ఆరోపించారు. అధికారులు-ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజల



ఆందోళనలతో కమాన్ పూర్ ప్రజాపాలన గ్రామ సభ పూర్తి కాకముందే అర్ధంతరంగా ముగించేశారు. దీనిపై ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

**- అర్హులమైనా తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మహిళల నిరసన**

నివాసం ఉండటానికి సొంత ఇండ్లు తమకు లేవని, అద్దె ఇండ్లలో నివసిస్తున్నామని, తమది పేదరికమైన కుటుంబాలని, అయినా మాకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హుల జాబితాలో తమ పేర్లు లేవని ఆవేదన చెందుతూ.. కమాన్ పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బైటాయించి పలువురు మహిళలు నిరసన వ్యక్తం చేశారు. ఒక్కోక్కరు తమ ఆవేదనను వెల్లడించారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తానని చెప్పిన ప్రభుత్వం తీరా ఇండ్లు లేని వారికి ఇండ్ల మంజూరు చేయకుండా దాటవేసే దోరణిని అవలంభించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయకుంటే మరోమారు కమాన్ పూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు నిరసన దీక్షకు దిగుతామని.. గంబీరావుపేల లక్ష్మి, తూముల రాజమణి, జూపాక సుమలత, సజ్జనపు మధునమ్మ, ఎస్.కే నస్రీన్, ఎస్.కే పరీనాలతో పాటు తదితర మహిళలు హెచ్చరికలు జారీ చేశారు.

**- జూలపల్లిలో గందరగోళం మధ్య ప్రజా పాలన గ్రామ సభ**

కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో గందరగోళం మధ్య ప్రజాపాలన గ్రామ సభ ప్రారంభమైంది. గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు గ్రామ సభకు ఏర్పాట్లు చేసినప్పటికి అధిక సంఖ్యలో ప్రజలు గ్రామ సభకు తరలివచ్చారు. వారందరు కూర్చునే విధంగా ఏర్పాట్లు లేకపోవడంపై ప్రజలు, ప్రతిపోల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొంత సేపు తర్వాత ఎట్టకేలకు అరకొర వసతుల మధ్య ఏర్పాట్లు చేసి గ్రామ సభను అధికారులు, పోలీసుల బందోబస్తు మధ్య నిర్వహించారు. ఈ గ్రామ సభలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల అర్హుల జాబితాపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

**- పేరపల్లిలో అర్హుల జాబితాపై అభ్యంతరాలు**

కమాన్ పూర్ మండలంలోని పేరపల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో సైతం ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో ఇల్లు ఉన్నవారి పేర్లే మళ్లీ ఉన్నాయని అసలుకే ఇండ్లు లేనే వారి పేర్లు లేవని గ్రామ సభలో అధికారుల ముందు పలువురు అర్హులైన లబ్ధిదారులు వాపోయారు. ఇప్పటికైన పునః సర్వే చేసి అసలైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని కోరారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను గుర్తించిన సిఈఐఆర్ పోర్టల్

**- రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన పనస రాజేందర్ పోగొట్టుకున్న సెల్ ఫోన్(రెడ్మీ 12)ను సిఈఐఆర్ పోర్టల్ గుర్తించిందని రామగిరి ఎస్సై పెట్టం చంద్రకుమార్ తెలిపారు. ఎస్సై పెట్టం చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం పనస రాజేందర్ తన సెల్ ఫోన్ (రెడ్మీ 12) దాదాపు మూడు నెలల క్రితం పోయిందని సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేసారని, వారి యొక్క మొబైల్ ఫోన్‌ను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి తిరిగి వెంటనే వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మొబైల్ ఫోన్ బాధితుడిని పిలిచి పోలీస్ స్టేషన్ లో అందజేయడం జరిగింది. ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకున్న ఎడల వెంటనే అట్టి వివరాలను సిఈఐఆర్ ఫోర్టల్ లో నమోదు చేస్తే అట్టి ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుందని, అంతేకాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్‌లో అందజేయగలరని ఎస్సై పెట్టం చంద్రకుమార్ తెలిపారు.

## ఘనంగా బొమ్మల కొలువు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా ఇల్లందు క్లబ్‌లో లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు జి.స్వరూప రాణి దేవేందర్ అధ్యక్షతన బొమ్మల కొలువు కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఅండ్ఎండి సతీమణి శారద బలరాం, సునీత వెంకటేశ్వర్ రెడ్డి (డైరెక్టర్ పి.పి) హాజరయ్యారు. మహిళలు చేసిన నృత్యాలు నాటికలు పలువురుని అలరించాయి. అనంతరం లేడీస్ క్లబ్ నిర్వహించినటువంటి ఆటలు, ముగ్గులు పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. పల్లెటూరి వాతావరణం, మంచే, గోశాల ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ మని, ట్రెజరర్ కవిత, జాయింట్ సెక్రటరీ సుజాత, గేమ్స్ సెక్రటరీ ఉర్మిల, సుప్రియ, సుల్తానా, కమిటీ మెంబర్, లేడీస్ క్లబ్ మెంబర్లు పాల్గొన్నారు.

## అనుక్షణం భద్రతతో విధులు నిర్వహించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో అనుక్షణం భద్రతతో విధులు నిర్వహించాలని కార్పొరేట్ సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్ అన్నారు. అడ్రియాల గనిని సేఫ్టీ జీఎం చింతల శ్రీనివాస్ బుధవారం అడ్రియాల లాంగ్ వాల్ గనిని సందర్శించారు. ముందుగా వారు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు, ఆర్జీ రీజియన్ సేఫ్టీ జి.ఎం కె.హెచ్. ఎన్.గుప్తా లతో పాటు సంబంధిత అధికారులతో జరిగిన సమావేశం లో లాంగ్ వాల్, పని తీరుపై చర్చించారు. అనంతరం 3 సిమ్ పంచ్ ఎంట్రీ పనులను, లాంగ్‌వాల్ పురోగతిని పరిశీలించి భద్రత పరంగా తీసుకోవాల్సిన చర్యలపై పలు సలహాలు,సూచనలు ఇచ్చారు. వారు మాట్లాడుతూ అనుక్షణం, భద్రతతో విధులు నిర్వహించాలని, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించుకోవాలని అందుకు కావలసిన ప్రణాళికలను, చర్యలను చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వరరావు, ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటు జిఎం బండి సత్య నారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఏం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, మేనేజర్ కె.జనార్ధన్, అధికారులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నేతాజీ 128 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కౌడగాని వెంకటేష్ మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమి కొట్టిన మహనీయుడు నేతాజీ అని, ఆయన మహొన్నత వ్యక్తి అని కొనియాడారు. నేటి తరం విద్యార్థులు యువత నేతాజీని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు.ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ నేతాజీ దేశం గర్వించ దగ్గ గొప్ప మహనీయుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మీయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బోయిని వేణు యాదవ్,ఉపాధ్యక్షులు మెట్టు రాకేష్, షాన్,సురేష్ బాబు,మల్లేష్,మధు,బాబు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన కానిస్టేబుల్ కు అండగా నిలిచిన బ్యాచ్ మెట్స్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పెద్దపల్లి టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్ సునీల్‌కు 2012 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుళ్లు అండగా నిలిచారు. రోడ్డు ప్రమాదంలో సునీల్ తలకు బలమైన గాయం కావడంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా వైద్యులు శస్త్ర చికిత్స చేసి ప్రాణాపాయం నుండి తప్పించారు. ప్రమాదంలో గాయపడిన తమతోటి బ్యాచ్ మేట్ కు వైద్య ఖర్చుల నిమిత్తం 2012 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుళ్లు విరాళాలుగా సేకరించిన రెండు లక్షల రూపాయలను బుధవారం పెద్దపల్లిలోని సునీల్ ఇంటి వద్ద వారి కుటుంబ సభ్యులకు అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నారు.ఆపదలో ఉన్న తమ తోటి బ్యాచ్ మేట్ కు అండగా నిలిచిన కానిస్టేబుల్ లను పలువురు ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు ప్రభాకర్, చంద్రశేఖర్, మహేందర్, సతీష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థికి అపార్ ఐడీ తప్పనిసరి

**- అపార్ వర్క్ షాప్‌ను ప్రారంభించిన మండల విద్యాధికారి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్ 02.**



దేశ పౌరులకు ఆధార్ కార్డు ఏవిధంగా ఉంటుందో, ప్రతి విద్యార్థికి అపార్ (అటోమెటేడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రి) ఐడీ తప్పనిసరిగా ఉండాలని మండల విద్యాధికారి ఎస్ మహేష్ అన్నారు. శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన అపార్ వర్క్ షాప్ ను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మహేష్ మాట్లాడుతూ అపార్ ఐడీ ద్వారా విద్యార్థుల డేటా నిర్వహణలో పారదర్శకతను పెంచడమే కాకుండా, విద్యా డేటాను ఒకేచోట నిల్వ చేస్తుందన్నారు. ప్రతి విద్యార్థికి ప్రత్యేక గుర్తింపు ఐడీ ఉండే విధంగా అన్ని పాఠశాలలు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది పాఠశాలల నిర్వహణను సులభతరం చేయడంతో పాటు, విద్యార్థులకు భవిష్యత్ అవసరాలను అందించడంలో సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కో- ఆర్డీనేటర్ జాలిగం రమేష్, సీసీఓ సుంకరి రమేష్, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని తురకల మద్దికుంట గ్రామంలో ఈదునూరి లక్ష్మణ్(31) ప్రమాదవశాత్తు ఇంటి వద్ద బావిలో పడి మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రోజు వారిలా తల్లి సుశీల వ్యవసాయ పనులకు వెళ్ళింది. లక్ష్మణ్ బావి వద్దకు బకెట్ తో నీరు తోడేందుకు బావి వద్దకు వెళ్లగా ప్రమాదవశాత్తు కాలుజారి బావిలో పడిపోయాడు. తల్లి బుధవారం సాయంత్రం వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వచ్చేసరికి ఇంట్లో కనబడలేదు. చుట్టుపక్కల భారతీయగా అతని ఆచూకీ తెలియలేదు. రాత్రి సమయంలో బావి వద్దకు వెళ్లి చూడగా అందులో లక్ష్మణ్ పడి ఉన్నట్లు గుర్తించారు. తల్లి సుశీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై లక్ష్మణ్ రావు తెలిపారు.

## సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు,స్వాతంత్ర ఉద్యమ సారథి సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలు సిరిసిల్లలో ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల పట్టణంలోని స్థానిక సుభాష్ నగర్ లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి ఉత్సవాలు ఘనంగా ఆయన విగ్రహానికి పలు పార్టీల నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ సభ్యుల ధర్నాం అరుణ లక్ష్మీనారాయణ,కో ఆప్షన్ సభ్యులు సలీం, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతి రెడ్డి, సెస్ డైరెక్టర్ దార్ణం లక్ష్మీనారాయణ, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడెపు రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లే లక్ష్మీనారాయణ, కాముని వనిత,ఆకునూరి బాలరాజు, చేరాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**సూర్య మేడిపల్లి/బీమారం**

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బీమారం మండల కేంద్రంలో గురువారం రోజు జరిగిన ప్రజా పాలన గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలన గ్రామసభలో చదివిన జాబితాలో వివిధ పథకాల క్రింద పేర్లు రాని అర్హులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అధికారులు దరఖాస్తులపై తక్షణమే విచారణ జరిపి అర్హులను ఎంపిక చేయటం జరుగుతుందని అన్నారు. దరఖాస్తు దారులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, గత ప్రభుత్వాల లాగ నాల్గు గోడలమధ్య లబ్ధి దారులను ఎంపిక చేయటం లేదని,ప్రజల మధ్య ప్రజల సమక్షంలో ఏంపికచేయటం జరుగుతుందని అన్నారు.గత బీ ఆర్ ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ఏ ఒక్కరి ఇండ్లు గాని,రేషన్ కార్డులు గాని



అందించిన పాపాన పోలేదు అని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు దశల వారీగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.ఇప్పటికే ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని అన్నారు.మహిళలకు ఉచిత బస్ ప్రయాణాలు,ఆరోగ్య శ్రీ 10లక్షలకు పెంపు,రైతులకు ఏకకాలంలో రుణమాఫీ. నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ఇటీవలే బీమారం మండల కేంద్రములో 2కోట్ల55 లక్షలతో33/11కే వి సబ్ స్టేషన్ మంజూరు,మేడిపల్లి మండల కేంద్రంలో జూనియర్ కాలేజి మంజూరు చేయటం జరిగిందని అన్నారు. బీమారం మండలం అలాగే ఉంటుందని,ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని అన్నారు.వరద కాలువలో దమ్మ న్న పేట్ ప్రాంతంలో క్రాస్ రెగ్యులేటర్ ఏర్పాటు చేయటానికి ప్రధిపాదనలు సిద్ధం చేశామని అన్నారు.చందుర్తి మోత్కూరావు పేట్ రోడ్డు అనుమతులు వచ్చినట్లు తెలిపారు. బీమరం మండల కేంద్రంలో ని వేంకటేశ్వర స్వామి దేవస్థానం మెట్లనిర్మాణం తొందరలో పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పద్మావతి,మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్,మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ షాహిద్ ఆలీ,రెండు మండలాల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లు సింగిరెడ్డి నరేష్ రెడ్డి,ఏనుగు రమేష్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి చేపూరీ నాగరాజు,యూత్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సాయిని గంగా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## బీ జె పీ పార్టీ నాయకుల ముందస్తు అరెస్టు

**సూర్య మేడిపల్లి**



మండల కేంద్రము లోని స్థానిక పి ఎస్ ఆర్ గార్డెన్ లో గురువారం రోజు నిర్వహిం చిన ప్రజాపాలన గ్రామసభలో లబ్ధి దారుల వివరాలను, దరఖాస్తు దారుల వివరాలను తెలుసుకొనే ప్రయత్నం చేసిన మండల బీ జె పీ పార్టీ నాయకులను ముందస్తుగా స్థానిక మేడిపల్లి పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.నాయకులు అక్రమ అరెస్టు కు నిరసనగా పోలీస్ స్టేషన్ లో బైటాయించి తమ నిరసనను తెలియజేశారు.ఈ సంద ర్భంగా నియోజక వర్గ పార్లమెంట్ కన్వీనర్ క్యాతం దశరథ రెడ్డి మాట్లా డుతూ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డు కొరకు దరఖాస్తులు పెట్టుకోవాలని గ్రామసభలు నిర్వహిస్తున్న ప్రభుత్వం గతంలో నిర్వహించిన ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న వారికి ఎంతమందికి ప్రభుత్వ ఫలాలు అందాయి తెలుపాలని అన్నారు.ఇందిరమ్మ ఇళ్లు,ఆత్మీయ భరోసా పథకాలు వెంటనే అమలు చేయాలని లేనియెడల ప్రజల పక్షాన నిలబడి పెద్దయెత్తున ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల బీ జె పీ పార్టీ ప్రెసిడెంట్ ముంజ శ్రీనివాస్,కిషన్ మోర్చ జిల్లా నాయకులు జలపతిరెడ్డి,కొండాపూర్ గ్రామం మాజీ ఎంపిటీసీ మ్యాకల రాజు,కాచారం తాజా మాజీ సర్పంచ్ చిట్యాల సురేష్,యువమోర్చ ప్రెసిడెంట్ దాసరి రఘు,నాయకులు చంద రమేష్,అల్లె రాజేష్,కుంట శ్రీనివాస్,వడ్లగట్ట గణేష్‌లు పాల్గొన్నారు.

## జననమే తప్ప మరణం లేని మహా నేత సుభాష్ చంద్రబోస్

**సూర్య జగిత్యాల**



జననమే తప్ప మరణం లేని మహా నేత సుభాష్ చంద్రబోస్ అని మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి నేను మీకు స్వేచ్ఛనిస్తాను భారత స్వాతంత్ర్య పోరాట కాలంలో మంత్రంలా వినిపించిన సమర నినాదం ఇది 'ఛలో ఢిల్లీ 'జైహింద్ ' అంటూ ఆ మహా నాయకుడు ఇచ్చిన నినాదాలు ఈనాటికీ సజీవంగా ఉన్నాయి అన్నారు.భరతమాత బానిస శృంఖలాలు తెంచడానికి విదేశీ నేలపై తొలి స్వతంత్ర భారత సైన్యాన్ని, తొలి స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన యోధుడాయన అని కొనియాడారు. భారత దేశ ప్రజల హృదయాల్లో 'నేతాజీ'గా చిరస్థాయిగా నిలచిన అమరుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగారెడ్డి, కమలాకర్ రావు,తోట మహేష్ ,లింగన్న, శ్రీను,దేవి రాజలింగం,ప్రమోద్,తోట జగన్,శ్రీనివాస్ తిరుపతి నరేష్, గ్రామ మహిళ అధ్యక్షురాలు జుంబర్తి శాంత యూత్ నాయకులు బలు, రాము, జలంధర్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్‌ను పరామర్శించిన జువ్వాడి

**సూర్య -కోరుట్ల రూరల్**



మండలం అయిలాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ జువ్వాడి నర్సింగ రావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.అనంతరం కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి నానమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని శ్రీ జువ్వాడి నర్సింగ రావు పరామర్శించి ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్య క్షులు పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి,గ్రామ శాఖ అధ్యక్షులు నక్క సుధీర్, పాక్స్ చైర్మన్ చింతకుంట సాయిరెడ్డి, కాంగ్రె స్ నాయకులు గడ్డం హన్మక్క, ఏనుగుందుల పద్మ, బండ్ల సరోజన, కుర్మ తిరుపతి, తాటికొండ బాబు, నగునూరి గంగాధర్ గౌడ్, చింతకుంట సంజీ వ్ రెడ్డి,ధ్యావనపెల్లి రామకృష్ణ, గడప శంకర్, బెజ్జరపు వెంకట స్వామి, బాధ రాజు,బొల్లపల్లి రాజలింగం,బొల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, తోట్ల మహేష్, దోడ రంజిత్ రెడ్డి, పల్లపు అశోక్, శంకర్, అదీబ్,గడప ముకేశ్, పెరు మాండ్ల వెంకటేష్, ఎంపివో కృపాకర్, పంచాయతీ సెక్రటరీ పాతర్ల నవీన్, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన వెన్ను శ్రీకాంత్ (30) గురు వారం సాయంత్రం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. టైలరింగ్ గా పనిచేస్తూ జీవిస్తున్న వెన్ను నర్సింగారావు-లత దంపతులకు కుమారుడు వెన్ను శ్రీకాంత్ కూతురు ఉన్నారు.కుమారుడు శ్రీకాంత్ ఫోటోగ్రాఫర్ గా పని చేస్తున్నాడు. కూతురుకు ఈ మధ్యనే వివాహమైంది. గురువారం సాయంత్రం ఇంటి టెర్రస్ పైన గదిలో ఉరేసు కుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. శ్రీకాంత్ మృతికి గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వాసవి క్లబ్ గోదావరిఖని పిఆర్ఓగా అనంతుల రాజు

**సూర్య, సెంటినరీ కాలనీ**

గోదావరిఖని వాసవి క్లబ్ పిఆర్ఓ గా అనంతుల రాజు ను నియమించినట్లు విసిఐ ఇంటర్నేషనల్ కో-ఆర్డినేటర్ అల్లంకి లచ్చయ్య పేర్కొన్నారు. 2025 సంవత్సరానికి గాను 8 ఇంక్లైన్ కాలనీ కి చెందిన అనంతుల రాజు నియమించినట్లు ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన అల్లంకి లచ్చయ్య కు వాసవి క్లబ్ గోదావరిఖని అధ్యక్షుడు గుండ రమేష్, జనరల్ సెక్రటరీ మోద్దే శ్రీనివాస్, కోశాధికారి కేశెట్టి శ్రీరాములు కు అనంతుల రాజు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యత నిర్వహిస్తానని రాజు పేర్కొన్నారు.

## భారత స్వాతంత్ర పోరాటంలో నేతాజీ కృషి చిరస్మరణీయం

**- ప్రభుత్వ విప్ ఆది ఆది శ్రీనివాస్**

**సూర్య వేములవాడ**

భారత స్వాతంత్ర పోరాటంలో నేతాజీ కృషి చిరస్మరణీయం అని ప్రభుత్వ విప్ ఆది ఆది శ్రీనివాస్ అన్నారు.భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన నివాళులు అర్పించారు.

## పెద్దమ్మ గుడికి విరాళం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్పూర్ గ్రామ పంచాయతీలోని కిష్టంపల్లె లో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ గుడికి సుందరం ఫౌండేషన్ ఫౌండర్ బోనాల వెంకటస్వామి, ప్రెసిడెంట్ బోనాల మల్లయ్య ఆదేశాల మేరకు రూ.10564/-లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కొలిపాక రాజయ్య మాట్లాడుతూ మేము ఏ కార్యక్రమం చేపట్టిన బోనాల వెంకటస్వామి తన వంతు సాయం గా తప్పకుండా ఆర్థిక సహాయం ఎన్నో విధాలుగా అందజేశారని తెలియజే స్తూ ఆయనకు అలాగే వారి ఫౌండేషన్ సభ్యులకు తమ గుడి తరపున అలాగే గుడి సభ్యుల తరపున కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కొలిపాక రాజయ్య, యాదగిరి వెంకటేష్ తోడేటి మహేందర్, తోడేటి సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలన

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ సెంటినరీ కాలనీ లోని రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను గురువారం ఆర్జీ-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ గుంజపడుగు రఘుపతి పరిశీలించారు. క్రీడా ప్రాంగణంలో వేడుకల నిర్వహణ కోసం సివిల్, సెక్యూరిటీ, ఎలక్ట్రికల్ విభాగాల ఆధ్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు అందించారు. వేడుకల్లో పాల్గొననున్న విద్యార్థులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంతాల ప్రజల కోసం తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. నిర్దే శించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బీరొద్దీన్, అధికారులు గుర్రం శ్రీహరి, కోల శ్రీనివాస్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను సుభాష్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐఎల్ శ్రీకాంత్ హాజరయ్యారు. నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసినా అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మిను పిట్ల బాబు కోడె రమేష్ బండ రమేష్ లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్**

**సూర్య, వీణవంక**

ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు వచ్చే విద్యా సంవత్సరం 2025 - 26 లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రమేష్ పిలుపునిచ్చారు. కళాశాలలో నాణ్య మైన బోధన, వినూత్నమైన కోర్సులు, వసతులు, సౌకర్యాలపై ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలతో ప్రిన్సిపల్, అధ్యాపకులు విచ్చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఘన్ముకుల మోడల్ స్కూల్ లో విద్యార్థులకు కం పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... కళాశాలలో అనుభవం, అర్హత గల అధ్యాపకులు ఉన్నారని, ఆధునిక కోర్సులు, కంప్యూటర్ ల్యాబ్స్, డిజిటల్ గ్రంథాలయం ఉన్నాయన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్, జిమ్, టిఎస్కేసి, విశాలమైన క్రీడా మైదానం ఉన్నా యన్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి, ఘన్ముకుల మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ మోయిజ్, అకాడమిక్ కో ఆర్డినేటర్ డా. కే. రాజేంద్రం, స్టాఫ్ సెక్రటరీ డా. కే. గణేష్, డా. మాధవి, డా. ఉమా కిరణ్, రాజ్ కుమార్, డా. రవి, దోస్త్ కో ఆర్డినేటర్ రవీందర్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ సభలు తూ తూ మంత్రంగా కొనసాగుతున్నాయి

**- బిజెపి సీనియర్ నాయకుడు**

**సూర్య, వీణవంక**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగాలని చేపట్టిన ప్రజా పాలన గ్రామ సభలు తూ తూ మంత్రంగా కొనసాగుతున్నాయని మండల బిజెపి జిల్లా సీనియర్ నాయకుడు పెద్ది మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ సభల ద్వారా సమయాన్ని వృధా చేస్తుందన్నారు. ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టో లో వచ్చిన హామీలకు అనుకూలంగా లేకుండా దరఖాస్తులు తీసుకొనే వరకే పరిమితమైందని, గ్రామ సభల్లో ఎంపిక చేయాల్సిన లబ్ధి దారులను ప్రకటించకుండా అధికారులు దాట వేశారాన్నారు. నియోజకవర్గానికి 3500 ల ఇండ్లు మంజూరు ఇస్తే ఒక్కొక్క గ్రామానికి 22 ఇండ్లు వస్తున్నాయని అన్నారు. చల్లూరు సభలో 306 అర్హులుగా ప్రకటిస్తే మిగతా వారికి ఎక్కడికెళ్లి తెస్తారని అధికారులను విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు నర్సింహ రాజు, ఆది రెడ్డి, ఎనగంటి శ్రీనివాస్, శంకర్, హరీష్ తో పాటు అఖిల్, గడ్డం కుమార స్వామి, శ్యామ్సన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆందోళన మధ్యలో గ్రామసభ...

- పథకాలు అర్హులకుఇయ్యక అనర్హులకు ఇస్తున్నారంటు గ్రామస్తుల నిలదీత...
- అనర్హుల పేర్లు తొలగించి అర్హులకు ఇయ్యాలని ఆందోళన..
- నర్మాల గ్రామసభ రసభాస..
- బిఆర్ఎస్ -కాంగ్రెస్ నాయకుల మధ్య ఘర్షణ



**సూర్య గంభీరావుపేట 01**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయబోతున్న పథకాల అమలు కోసం పథకాలకు సంబంధించి అర్హుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న గ్రామసభల్లో ప్రజలు ఆందోళన నిలదీతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా రేషన్ కార్డుల జాబితా గ్రామసభలో చదవడంతో అర్హుల పేర్లు రావడం లేదంటూ అధికారులను గ్రామస్తులు నిలదీశారు. గంభీరావుపేట మండలం నర్మాల మల్లారెడ్డిపేట నాగంపేట కొత్తపల్లి గోరంటాల గ్రామాలలో గురువారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. గ్రామ సభలో చదివిన పేర్లు తుది జాబితా కాదని ఎవరు ఆందోళన చెందవద్దని మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు.

**- నర్మాల గ్రామ సభ రసాబాస...**

నర్మాల గ్రామంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ పథకాల లిస్టు అధికారులు చదివి వినిపించడంతో అర్హుల పేర్లు రాలేదంటూ అధికారులను గ్రామస్తులు నిలదీశారు. ఆత్మీయ భరోసా పేర్లలో అనార్హులకు ఇలా ఇస్తారని ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఇల్లు ఉన్న వారి పేర్లు ఎక్కువగా ఉన్నాయని అధికారులపై గ్రామస్తులు నిలదీశారు. గ్రామ సభలో చదివిన జాబితాలో అర్హుల కంటే ఎక్కువ అనర్హుల పేర్లు ఉన్నాయని అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దని, అనర్హుల పేర్లు తొలగించాలని ఆత్మీయ భరోసా కు కటాప్ తేది తొలగించాలని కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నర్మాల గ్రామ మాజీ సర్పంచ్ నిమ్మల తిరుపతి గౌడ్ అధికారులను ప్రశ్నించారు. ఇందిరమ్మ గ్రామ కమిటీని ప్రజల సమక్షంలో ఎన్నుకోవాలని ఇప్పుడున్న కమిటీని రద్దు చేయాలని గ్రామస్తులు పట్టుబట్టారు. బిఆర్ఎస్ నాయకుల కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. గత బిఆర్ఎస్ 10 సంవత్సరాల ప్రభుత్వం లో మీరు ఎలా చేశారో మా కాంగ్రెస్ ప్రభుత్వంలో మాకు నచ్చినట్టు చేస్తామని కాంగ్రెస్ నాయకులు అన్నారు.నాకు గుంట కూడా భూమి లేదని ఆత్మీయ భరోసా గాని ఇందిరమ్మ ఇల్లు జాబితాలో పేరు రాలేదని గ్రామానికి చెందిన చేపూరి దేవా గౌడ్ గ్రామ సభలో ఆవేదన వ్యక్తం చేశాడు.

**- 43 ఎకరాల భూమి తొలగింపు**

నర్మాల గ్రామంలో వ్యవసాయ యోగ్యం కానీ వివిధ కారణాలతో గ్రామంలో 43 ఎకరాల భూమిని తొలగించినట్లు వ్యవసాయ విస్తరణ అధికారి సందీప్ కుమార్ తెలిపారు. ఆయా గ్రామాలలో జరిగిన కార్యక్రమంలో తహసిల్దార్ భూపతి ఎంపీడీవో రాజేందర్ ఎంపీ ఓ రాజేశ్వర్ డి ఈ నర్సింగ్ ఎంపీ ఓ అరుణ కార్యదర్శి రూతు ఆయా గ్రామాల కార్యదర్శిలు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు....

**సూర్య-పెద్దపల్లి రూరల్**




మండలం లోని పెద్దకల్వలలోని నోబెల్ పాఠశాలలో సుభాష్ చంద్ర బోస్ 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నోబెల్ పాఠశాల ప్రిన్సిపల్ ఎర్రోజు ప్రణీత మాట్లా డుతూ సాయుధ పోరాటాలవల్లే దేశానికి స్వాతంత్ర్యం లభిస్తుందని భావించి అజాద్ హిందుఫౌజ్ సంస్థను నెలకొల్పి అప్పటి యువకుల్లో దేశభక్తిని రగిలించిన భరతమాత ముద్దుబిడ్డ సుభాష్ చంద్రబోస్ మరణంలేని మహావీరుడని అన్నారు. భారతదేశం ఆకారంలో విద్యార్థులు రూపొందించిన మానవహారం చూపరులను ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు షబానా, సంపత్, మీనుగు రమ్య పాల్గొన్నారు.

**పెద్దబొంకూర్ లో....**

మండలం లోని పెద్ద బొంకూర్ గ్రామంలో మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి సందర్భంగా వీరి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలవేన రవి, మిట్టపల్లి నరేష్, కలవేన సతీష్, బొంగాని వెంకటేష్, ఎనగందుల శ్రీనివాస్, ప్రణయ్ యాదవ్, నర్ల అనిల్,నల్లవెల్లి జైపాల్, గుడాల శ్రావణ్,నర్ర సంపత్, బండి హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన వద్దు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ప్రజా పాలన గ్రామ సభల్లో తమ పేరు లేదని ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గొపగోని సారయ్య గౌడ్ అన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు ఏర్పాటు చేశారని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ,ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలలో మీ పేరు రానివాళ్లు ఎవరైనా ఉంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. గ్రామసభలు నిర్వహించి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల వివరములను గ్రామసభలో చర్చిస్తామని ఎవరైనా పేర్లు కొత్తగా దరఖాస్తు చేసుకునే వారు చేసుకోవచ్చని ఇది నిరంతర ప్రక్రియ అని ఎవరు ఆందోళనకు గురి కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన చారి, ఏవో నాగార్జున, మార్కెట్ ఛైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ ఈద సత్యనారాయణ రెడ్డి,మాజీ ఎంపీపీ బాలే మల్లేశ్వరి సమ్మయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడి అశోక్ గౌడ్, నేదురు రమేష్, ముస్కు మధుకర్, కాల్వ వేమారెడ్డి, కూస సతీష్, ఆవుల రాములు,ఆవుల తిరుపతి,కొనుకటి శ్రీకాంత్, బొడ్డుపెల్లి సాయికిరణ్ మోటం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టాస్క్ సెంటర్ నిరుద్యోగులకు చేరువయ్యేలా ప్రత్యేక కార్యచరణ

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ నిరుద్యోగ యువతకు చేరువ అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం పెద్దపల్లి లోని ఎంపీడీవో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలేడ్జ్) రీజనల్ సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించేం దుకు ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ ద్వారా 2 బ్యాచ్ లకు శిక్షణ అందించామని, ప్రస్తుతం 3వ బ్యాచ్ కు ట్రైనింగ్ జరుగుతుందని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా అందించే వివిధ సాఫ్ట్ స్కిల్స్, సాంకేతిక కోర్సులు వివరాలను జిల్లాలోని విద్యార్థులకు, నిరుద్యోగులకు తెలియజేసే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నిరుద్యోగ యువత వద్దకు చేరుకొని అవసరమైన కోర్సులలో శిక్షణ అందించి ఉపాధి కల్పించేందుకు టాస్క్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా 18 సంవత్సరాల నిండిన యువత శిక్షణ పొందవచ్చు ని, ఇక్కడ ఇంజనీరింగ్ ఫార్మసీ ,డిగ్రీ, ఐటిఐ ,డిప్లమా వంటి కోర్సులు చదివిన యువతకు అవసరమైన సాఫ్ట్ స్కిల్స్, నైపుణ్య శిక్షణను అందిం చేందుకు ఈ టాస్క్ సెంటర్ ఉపయోగ పడుతుందని, దీనిని పూర్తి స్థాయి లో వినియోగిం చుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రీజనల్ హెడ్ కం ట్రైనర్ డాక్టర్ టి కౌసల్య బాయ్ , తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలలో ఆర్టిజన్స్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి.

**- 4వ రోజు దీక్షకు బీఎస్పీ మద్దతు.**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ఎన్నికల సమయంలో ఆర్టిజన్స్ కి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రజనర్సయ్య డిమాండ్ చేశారు. తమను కన్వర్షన్ చేయాలని పెద్దపల్లి ఎస్ఈ కార్యాలయం వద్ద ఆర్టీజన్లు 4వ రోజు గురువారం చేస్తున్న దీక్షా శిబిరాన్ని బీఎస్పీ నాయకులు గురువారం సందర్శించి మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్తు ఉత్పత్తి, సరఫరా, పంపిణీ తదితర కీలకమైన విభాగాల్లో విద్యుత్ ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్న వారిని ఆర్టిజన్స్ అనే పేరు పెట్టి వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆగ్రహించారు. విద్యుత్ సంస్థలో ఒకే విధమైన పనిచేస్తున్న వారికి రెండు సర్వీస్ రూల్స్ ఎలా అమలు చేస్తారని నిలదీశారు. ఆర్టిజన్స్ అందరినీ విద్యుత్ ఉద్యోగుల రూల్స్ లో చేర్చి కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు నల్ల గోపాల్ యాదవ్, కోశాధికారి పులిపాక బోందాలు, ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, పెద్దపల్లి, మంథని, సుల్తానాబాద్ నియోజకవర్గాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గ ఇంచార్జిలు పాల్గొని సంఘీభావం తెలిపారు. దీక్షలో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్టీజన్ కార్మికులు టివిఎసి జెఎసి జిల్లా చైర్మన్ కిషన్ రెడ్డి, కన్వీనర్ మట్టరాజు, కో-చైర్మన్ దుర్గం విశ్వనాథ్, ఫైనాన్స్ సెక్రటరీ దేవేందర్, శ్రీనివాస్ రెడ్డి, కాంపెల్లి రఘు, జడల సత్యం, దాడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## భూమిలేని నిరుపేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి

**- జాబ్ కార్డు నిబంధనలు ఎత్తివేయాలి**

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**

**సూర్య మంథని**




మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో భూమిలేని నిరుపేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బూడిద గణేష్ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా భూమిలేని నిరుపేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించిందని, ఇప్పుడు ఆగ మేఘాల మీద జాబ్ కార్డు 20 రోజుల పని దినాలు నిబంధనలు పెట్టి కూలీల సంఖ్యను కుదించి, కష్టజీవులకు ఈ పథకం దూరం చేసే ప్రయత్నం చేస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వం స్పందించి జాబ్ కార్డ్ నిబంధనలను ఎత్తివేసి భూమిలేని నిరుపేదలకు ఈ పథకం వర్తింపజేసి పేద కూలీలను ఆదుకోవాలని అలాగే అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, కూలీలు, ఉన్నారు.

## నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రజా ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న నాలుగు సంక్షేమ పథకాలను నిరుపేదలందరికీ అందచేస్తామని శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. మండలం లోని భోజన్నపేట , గౌరెడ్డిపేట గ్రామాల్లో ప్రజా పాలన గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు , గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు కరెంటు బిల్లు మాఫీ , 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేశామని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు, రైతుభరోసా మార్గదర్శకాలు ప్రకారం వ్యవసాయ భూమిలేని కుటుంబాలను గుర్తించామని వీరికి సంవత్సరానికి 12 వేల రూపాయలను రెండు విడుతలలో వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, ఎంపీడీవో శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్ మాదిరెడ్డి నరసింహారెడ్డి , మాజీ సర్పంచులు మల్లేశం, శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యమా.. ఇష్టారాజ్యమా?

**- ఆత్మీయులకేనా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా? - అనర్హులకు అందలమా?**

**- కాంగ్రెస్ కార్యకర్తలే ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల? - మాకు రుణమాఫీ గ్యారెంటీ ఏది? రైతుల నిలదీత**

**- పోలీస్ పహారలో గ్రామసభలు**

**సూర్య జూలపల్లి**

మండలంలో ఇందిరమ్మ రాజ్యం లేక ఇష్టారాజ్యం నడుస్తుందా? అంటూ ప్రజలు గ్రామ సభలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలపై నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామసభలు గందరగోళం మధ్య ముగిసాయి. గురువారం మండల కేంద్రంతో పాటు కోనరావుపేట, పెద్దాపూర్ గ్రామాల్లో నిర్వహించగా అనర్హులకే పథకాలు అమలు చేశారని అధికారులను నిలదీశారు. మొదట పెద్దాపూర్ గ్రామంలో గ్రామ సభ నిర్వహించగా ఆర్థిక వనరులు ఉన్న ధనవంతులకే పథకాలు అమలు చేశారని నిలువ నీడలేని పేదలకు పథకాలు ఎందుకు మంజూరు చేయలేదని మహిళలు అధికారులను నిలదీశారు. కోనరావుపేట గ్రామంలో రేషన్ కార్డుల కొరకు ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలని ప్రజా పాలనలో తీసుకున్నారు కదా ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకోవాలని అసహనం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకి మార్గదర్శకాలు, ప్రామాణికాలు ఎన్ని ఇండ్లు మంజూరి చేస్తారని చెప్పాలని బిజెపి నాయకులు రవీందర్ రెడ్డి ప్రశ్నించగా ఇంకా పూర్తి మార్గదర్శకాలు రాలేదని ఎంపీఓ అనిల్ రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు



మండల కేంద్రంలో గ్రామసభ మొదలవగా రైతు భరోసా గూర్చి ఏఈఓ వివరాలు చదువుతుండగా గ్రామ రైతులు మాకు రుణమాఫీ ఎప్పుడు చేస్తారని రెండు లక్షలకు పైగా ఉన్న బాకీలను బ్యాంకులకు చెల్లించామని మాకు రుణమాఫీ చేస్తారా లేదా అంటూ రైతులు మెండే మల్లేశం,గుమ్మడి శంకరయ్యలు ప్రశ్నించగా బిజెపి నాయకులు వారికి మద్దతు తెలుపుతూ అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష గ్రామంలో ఇంకా 233 మందికి పైగా పూర్తి రుణమాఫీ కాలేదని రెండు లక్షల లోపు మాత్రమే రుణమాఫీ జరిగిందని వివరణ ఇవ్వగా మాకు రుణమాఫీ చేస్తారా లేదా అంటూ పట్టుపట్టగా పోలీసులు జోక్యం చేసుకొని రైతులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో మా పేర్లు ఎందుకు లేవని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో అనర్హులకు స్థానం కల్పించి అర్హులను మరిచారని ఇది ఇందిరమ్మ రాజ్యమా లేక మీ ఇష్టరాజ్యమా? మీ (కాంగ్రెస్ పార్టీ) ఆత్మీయులకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తారా? నిజమైన పేదలకు భరోసా కల్పించరా? ఇందిరమ్మ ఇళ్ల కమిటీలలో కాంగ్రెస్ కార్యకర్తల సభ్యుల ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ కార్యకర్తలకే ఇస్తారా? పలు రకాల ప్రశ్నలతో మహిళలు రైతులు అధికారులకు చుక్కలు చూపించారు. పోలీస్ పహారలోనే గ్రామ సభలు నిర్వహించడం పై ఆయా గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. అధికారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వలె విధులు నిర్వహిస్తున్నారని పార్టీలకతీతంగా ప్రజలకు మేలు చేయాలని రైతు మెండె మల్లేశం అధికారులను కోరారు. ఈ సమావేశాల్లో మండల ప్రత్యేక అధికారి శంకర్, తహసిల్దార్ జక్కని స్వర్ణ,ఎంపీడీవో పద్మజ, వ్యవసాయాధికారిని ప్రత్యూష, ఏపీవో సదానందం, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ సదయ్య, పంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన జర్నలిస్ట్ కు చేయూత.

**- రూ.30,300, నిత్యావసర సరుకులు అందజేత.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మనం దినపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బందెల రాజశేఖర్ తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్రమంలో పరిశీలించిన వైద్య బృందం పరిస్థితి చేజారకుండ ఉండటానికి రాజశేఖర్ కుడి కాలును తొలగించారు. నిరుపేద కుటుంబానికి చెందిన రాజశేఖర్ కుటుంబానికి చేయూతనందించేందుకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సేకరించిన విరాళాలు రూ. 30,300, అలాగే నిత్యావసర సరుకులను గురువారం క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చింతకింది చంద్రమౌళి, నారాయణదాసు అశోక్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులు కాల్వ శ్రీరాంపూర్ మండలం చిన్నరాతుపల్లిలో రాజశేఖర్ ను పరామర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. పెగడపల్లి సన్ షైన్ స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ నిత్యావసర సరుకులు అందజేశారు. చేయూతనం దించేందుకు సహృదయంతో ముందుకు వచ్చిన జర్నలిస్ట్ లకు పెద్దపల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ధన్యవాదాలు తెలిపారు. ఇంకా దాతలెవరైనా ఉంటే రాజశేఖర్ కు అండగా ఉండటానికి ముందుకు రావాలని, నేరుగా రాజ శేఖర్ సెల్ నెంబరులో 9490099402 సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సలహాదారు కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కోశాధికారి బెజ్జంకి నరేష్, ఉపాధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, వీరమల్ల విద్యాసాగర్ రావు, సభ్యులు నసీర్, జిలకర రమేష్, పాల్గొన్నారు.

## టాస్క్ సెంటర్ నిరుద్యోగులకు చేరువయ్యేలా ప్రత్యేక కార్యచరణ

**- కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ నిరుద్యోగ యువతకు చేరువ అయ్యేలా ప్రత్యేక కార్యాచరణ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం పెద్దపల్లి లోని ఎంపీడీవో ప్రాంగణంలో ఏర్పాటు చేసిన టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలేడ్జ్) రీజనల్ సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అవసరమైన నైపుణ్యాలను అందించేం దుకు ఏర్పాటు చేసిన టాస్క్ సెంటర్ ద్వారా 2 బ్యాచ్ లకు శిక్షణ అందించామని, ప్రస్తుతం 3వ బ్యాచ్ కు ట్రైనింగ్ జరుగుతుందని అన్నారు. టాస్క్ సెంటర్ ద్వారా అందించే వివిధ సాఫ్ట్ స్కిల్స్, సాంకేతిక కోర్సులు వివరాలను జిల్లాలోని విద్యార్థులకు, నిరుద్యోగులకు తెలియజేసే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నిరుద్యోగ యువత వద్దకు చేరుకొని అవసరమైన కోర్సులలో శిక్షణ అందించి ఉపాధి కల్పించేందుకు టాస్క్ సెంటర్ ఉపయోగపడుతుందని అన్నారు.

## ఘనంగా నేతాజీ సుబాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**సూర్య కోనరావుపేట(01)**

భారత స్వాతంత్ర్యసమరయోధుడు,అజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుబాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు గురువారం కోనరావుపేట మండలంలోని సుద్దాల ,ధర్మారం గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.సుద్దాలలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ మాట్లాడుతూ....భారత స్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొని బ్రిటిష్ వాళ్ళకి సింహ స్వప్నం లాగా మారారని కొనియాడారు. బ్రిటిష్ వాళ్లని గడగడ లాలించిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని, భారత స్వాతంత్రం కోసం నిస్వార్థంగా కృషి చేసినటువంటి వ్యక్తని వారిని ఆదర్శంగా తీసుకొని భారతదేశ సమగ్రత ఐక్యతలను కాపాడడానికి ఎప్పుడూ యువత ముందు ఉండాలని కోరారు.ధర్మారం లో బీజేపీ మండల అద్యక్షుడు బాలాజీ మాట్లాడుతూ....బ్రిటీష్ పాలనలో నలిగిపోయిన ప్రజలకు అండగా నిలిచి..వారికి వ్యతిరేఖంగా పోరాడిన గొప్ప మమనీయుడు బోస్ అని ,దేశం కోసం ఆయన చేసిన పోరాటం అసామాన్యమని కొనియాడారు.దేశం కన్నా ఏదీ మిన్న కాదని చెప్పిన మహానుభావుని స్పూర్తి అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ ఛైర్మెన్ కాశవేని మహేష్,నాగరాజు,మహేష్,కొమ్ము తిరుపతి,గంగయ్య,శేఖర్ పంచాయతీ కార్యదర్శులు శ్రీకాంత్,అభిలాఫ్ గ్రామస్తులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రజా పాలన గ్రామసభలు

**సూర్య, హుజురాబాద్ రూరల్:**

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ మండలంలో గురువారం గ్రామసభలు ముగిసాయి. చివరి రోజున చిన్న పాపాయ్య పల్లి, ధర్మరాజు పల్లి, కాట్రపల్లి గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల లిస్టుల విషయంలో అధికారులను ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్ల లిస్టు ఏ ప్రాతిపదికన తయారు చేశారో చెప్పాలని అధికారులను అడిగారు. కేవలం ఈ లిస్టులో ప్రాథమికంగా వచ్చాయి తప్ప ఫైనల్ లిస్టులు కావని, విడతల వారీగా ఎంపిక చేయడం జరుగుతుందని అధికారులు ప్రజలకు నచ్చ చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తూర్పాటి సునీత, మండల వ్యవసాయ అధికారి బూమ్ రెడ్డి, ఎంపీఓ సతీష్ కుమార్, తహశీల్దార్ కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఫిబ్రవరి 1, 2025 గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య తెలిపారు. గురువారం కామన్ ఎంట్రన్స్ టెస్ట్ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. 2025-26 విద్యా సంవత్సరానికి గురుకుల ప్రవేశాల కొరకు ఎస్సి, ఎస్టీ, బీసీ జనరల్ గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశాల కొరకు, ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో 6 నుంచి 9వ తరగతులలో ఖాళీల కొరకు, గౌలిదొడ్డి, అలుగునూరు సిఓఈ లలో 9వ తరగతి ప్రవేశాలు, టి.జి. టి.డబ్ల్యూ.ఆర్.ఈ.ఐ.ఎస్ ఖమ్మం పరిగి ఎస్ఓఈ లలో 8వ తరగతి ప్రవేశాలు, రుక్మాపూర్ సైనిక్ స్కూల్ మల్కాజిగిరి ఫైనాన్స్ స్కూల్స్ లలో ఆరవ తరగతి ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానించి నట్లు తెలిపారు. పెద్దపల్లి డివిజన్ పరిధిలోని 11 గురుకులాల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తులు వచ్చే విధంగా పాఠశాలల్లోనే విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఆర్డిఓ తెలిపారు. ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన సర్టిఫికెట్లను విద్యార్థులకు దరఖాస్తు చేసుకున్న వెంటనే అందించే విధంగా తహసిల్దారులు పనిచేయాలని సూచించారు.ఆసక్తి గలవారు ఫిబ్రవరి 1 లోపు కుల సర్టిఫికెట్ ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికెట్ ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23న ఉంటుందని, వివరాలకు https://tgcet.cgg.gov.in ను పరిశీలించాలని అన్నారు. గురుకులల్లో ప్రవేశాలకు సంబంధించి కలెక్టరేట్లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారని, మరిన్ని వివరాలకు హెల్ప్ డెస్క్ నెంబర్ 18005985459 ను సంప్రదించాలని అన్నారు.ఈ సమావేశంలో గురుకులాల జిల్లా ఇంఛార్జి అధికారి, సంబంధిత గురుకులాల ప్రిన్సిపల్లు తదితరులు పాల్గొన్నారు.

## భూమిలేని నిరుపేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలి జాబ్ కార్డు నిబంధనలు ఎత్తివేయాలి

**- బూడిద గణేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి**

**సూర్య మంథని రూరల్**




మంథని మండలం ఎగ్లాస్పూర్ గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామ సభలో వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా భూమిలేని నిరుపేద కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించిందన్నారు.నేడు ఆగ మేఘాల మీద జాబ్ కార్డు 20 రోజుల పని దినాలు నిబంధనలు పెట్టి కూలీల సంఖ్యను కుదించి కష్టజీవులకు ఈ పథకం దూరం చేసే ప్రయత్నం చేస్తుందని ప్రభుత్వాన్ని విమర్శించారు ప్రభుత్వం స్పందించి జాబ్ కార్డ్ నిబంధనలను ఎత్తివేసి భూమిలేని నిరుపేదలకు ఈ పథకం వర్తింపజేసి పేద కూలీలను ఆదుకోవాలని అలాగే అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన వెంట కెవిపిఎస్ నాయకులు మంథని లింగయ్య, కూలీలు, ఉన్నారు.

## గ్రామ సభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజ్జన్న

**సూర్య ఓదెల**




ఓదెల మండలంలోని షానగొండ, ఓదెల, కనగర్తి, కొలనూర్, పోత్కపల్లి గ్రామాల్లో గురువారం రోజు జరిగిన గ్రామ సభ లలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు విజయ రమణారావు మాట్లాడుతూ ప్రభుత్వం తలపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలు అమల్లో అర్హులైన ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని ఎవరి వద్దకు పైరవీలకు వెళ్ళవద్దని సంక్షేమ పథకాల కోసం ఎవరికి డబ్బులు ఇచ్చినా తీసుకున్న తాను కచ్చితంగా చర్యలు తీసుకుంటానన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు అందజేస్తామని అన్నారు. పొత్కపల్లి గ్రామంలో జరిగిన సభలో తాగునీటి సమస్యను తొందర్లోనే తీరుస్తానని ,గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని అన్నారు. మండలంలోని ముఖ్యమైన గ్రామం కొలనూర్ లో సింగిల్ విండో సొసైటీ ని ఏర్పాటు చేస్తామని, మండలాల ఏర్పాట్లు సమయం వచ్చినప్పుడు కొలనూర్ గ్రామాన్ని మండలం గా ఏర్పాటు చేయుటకు ప్రయత్నం చేస్తానని అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నరేందర్, పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, స్థానిక సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, తహసిల్దార్ యాకన్న ,ఎంపీడీవో తిరుపతి, ఎం పి ఓ షబ్బీర్ భాష ,భాస్కర్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూలా ప్రేమ్ సాగర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ నారాయణరెడ్డి, బైరి రవి, చీకట్ల మొండయ్య, ఆకుల మహేందర్ ,ఢిల్లీ శంకర్, అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.